www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 1 మే 2025
సంపుటి :06  సంచిక : 331 ,  పేజీలు : 12  వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

## దేశవ్యాప్తంగా కుల గణన చారిత్రక నిర్ణయం...

- బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**



కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగనన చేపట్టడం సాహసోపిత చారిత్రక నిర్ణయమని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. దశాబ్దాలు దేశంలో అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ జనాభా 2 లో..

## దేశంలోని ఇతర రాష్ట్రాలకు భూభారతి ఆదర్శంగా నిలుస్తుంది

- సీఎం కోసమో, నా కోసమో కొత్త చట్టాన్ని తీసుకు రాలేదు.
- ఇకపై భూ సమస్యలతో ఒక్క రైతు కూడా బాధ పడకూడదనే భూ భారతిని తెచ్చాం.
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**వెలుతురు హైదరాబాద్ మహబూబ్ నగర్ ఏప్రిల్ 30:**
కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజా పాలనలో కొత్తగా అమలు చేస్తున్న భూ భారతి చట్టాన్ని దేశంలోని ఏ రాష్ట్రమైన ఆదర్శంగా తీసుకునే



విధంగా రూపొందించడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల సమాచారం శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత ధరణి 2020 చట్టాన్ని నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య వారి కుటుంబానికి లాభం జరిగేలా దొరలు తెచ్చారని. కానీ తమ ప్రజా ప్రభుత్వం దేశంలోని 18 రాష్ట్రాలకు చెందిన రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి, దేశానికి రోల్ మోడల్ గా భూభారతి చట్టాన్ని 2 లో..

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- ఫితాల్లో 94.26 శాతంతో బాలికల పైచేయి
- మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిని సిఎం రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్30( వెలుతురు):**
తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం 2 లో..

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

### మళ్లీ మమ్మెలనే విలన్ అంటావా
### ఏం చేస్తున్నామో..చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
### కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్30( వెలుతురు) :**
భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో



నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ,



ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు– చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు– ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా 2 లో..

## జాతీయ కాంగ్రెస్ కులగణన వ్యతిరేకి

కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో జనాభా లెక్కల్లో కులగణనను చేర్చకపోవడమే నిదర్శనం
కులగణన చేయాలంటూ అన్ని పార్టీలు కోరినా పట్టించుకోని దుర్మార్గపు పార్టీ కాంగ్రెస్సే
మోదీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతేనని చెప్పడం సిగ్గుచేటు
అదే నిజమైతే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలి

- దేశవ్యాప్త కులగణన మోదీ సర్కార్ ఘనతే....
- రాష్ట్ర ప్రభుత్వ కులగణన సర్వే అంతా తప్పుల తడకే
- కేసీఆర్ సమగ్ర సర్వేకు, రేవంత్ సర్కార్ సర్వేకు పొంతన లేకపోవడమే నిదర్శనం
- కేంద్ర కులగణన అత్యంత శాస్త్రీయమైది
- కులాల వారీగా జనాభా ఎంతో తేలిపోతోంది



- జనాభా ఆధారంగా రిజర్వేషన్లలో న్యాయం జరుగుతుంది
- రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించండి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:
దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి 2 లో..

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

- అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్, ఏప్రిల్30 (వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం 2 లో..



## దేశానికి దిక్సూచి నాడు బెంగాల్... నేడు తెలంగాణే

- సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం
- తెలంగాణ ప్రభుత్వ చర్యల ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకారం
- ఒక బీసీ బిడ్డగా... మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్న
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు

2 లో..

## కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

- తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది
- విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్30( వెలుతురు):**
కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు– కుల గణన 2 లో..



## సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతులు కుటుంబాలకు సానుభూతి
- 2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ
- ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్



**న్యూఢిల్లీ,ఏప్రిల్30( వెలుతురు):**
సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు 2 లో..

# అప్పన్న సన్నిధిలో అపశృతి

- గోడకూలి ఏడుగురు భక్తుల మృతి
- నిజరూప దర్శనం కోసం వచ్చి మృత్యువాత
- భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం
- సహాయ కచర్యలను పర్యవేక్షించిన మంత్రులు
- మృతదేహాలు కెజిహెచ్‌కు తరలింపు
- క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స





## సింహాచలం ఘటనపై పవన్ తదితరుల విచారం

ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్న లోకేశ్



## సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

- ఘటనపై మంత్రులు.,అధికారులతో టెలికాన్ఫరెన్స్
- సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం
- మృతుల కుటుంబాలకు 25లక్షల పరిహారం ప్రకటన
- ప్రమాదంపై విచారణకు ముగ్గురు సభ్యులతో కమిటీ
- 78 గంటల్లో నివేదిక ఇవ్వాలని సిఎం ఆదేశం



**విశాఖపట్నం,ఏప్రిల్30( వెలుతురు):**
సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ



కూలిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సహాయకసిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం 9 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడ్లను ఎస్ఎస్సీ బోర్డు ఇచ్చింది. పదో తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ఇంకా బోధనేతర కార్యక్రమాల (కో కరిక్యులర్ యాక్టివిటీ-స్)లో విద్యార్థులకు గ్రేడ్లు ఇస్తారు. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

## దేశవ్యాప్తంగా కుల గణన చారిత్రక నిర్ణయం...

లెక్కల్లో ఎప్పుడు కులగణనను చేపట్టలేదనీ విమర్శించారు. దేశ ప్రజల ప్రయోజనము కలిగించే ఏ అంశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నపుడు పరిష్కారాలు చూపలేదన్నారు. దేశవ్యాప్త కులగణన ఘనత మోదీ బీజేపీ సర్కార్ కే దక్కుతుందన్నారు. కేంద్ర కులగణన అనేది ఎప్పుడు అత్యంత శాస్త్రీయమైదనీ, కులాల వారీగా జనాభా ఎంతో తేలిపోతోందన్నారు. జనాభా ఆధారంగా రిజర్వేషన్లలో సబ్బండ వర్ణాలలోని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతుందనీ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. దేశవ్యాప్తంగా కులగనన చేపట్టడానికి సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు రాజకీయ, సామాజిక, విద్య, ఉద్యోగాల పరంగా ఎంతో ప్రయోజనం కలగబోతోందనీ ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందనీ, తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనాభా లెక్కలతోపాటు కుల గణన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి, మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

## దేశానికి దిక్సూచి నాడు బెంగాల్... నేడు తెలంగాణే

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:

మన దేశానికి దిక్సూచిగా నాడు బెంగాల్ ఉంటే... నేడు తెలంగాణే అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సామాజిక దృక్పథం కలిగిన తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకారం తెలిపిందని ఆమె అన్నారు. ఇది తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆశ, ఆశయమని... తమ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల కృషి అని సురేఖ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అంటూ సురేఖ వ్యాఖ్యానించారు. ఈ పరిణామాల పట్ల ఒక బీసీ బిడ్డగా... బీసీ మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్నట్టు ఆమె వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ సంపూర్ణ విజయమని మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు. తమ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు, కుల రుగ్మతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సురేఖ గుర్తు చేశారు. రాష్ట్రంలో తమ మా ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి సురేఖ చెప్పారు.

# దేశంలోని ఇతర రాష్ట్రాలకు భూభారతి ఆదర్శంగా నిలుస్తుంది

రాష్ట్రంలో అమల్లోకి తీసుకు వచ్చామని,భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైనది భూభారతి చట్టం అని ఆయన పేర్కొన్నారు.

బుధవారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని చిన్న చింత కుంట మండలం అమ్మాపూర్ సమీపంలోని కురుమూర్తి దేవస్థాన సమీపంలో చిన్న చింతకుంట, కౌకుంట్ల మండలాల రైతుల కు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ...

రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన చట్టాన్ని అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే విధంగా చట్టాలను అమల్లోకి తీసుకువస్తుందన్నారు. ఈ చట్టంలో ఫలితాలను చూడాలని రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి చట్టం పై రాష్ట్రం లోని అన్నీ మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహించి కలెక్టర్లు కొత్త చట్టం గురించి రైతులకు చెప్పాలని ఆదేశించడం జరిగిందని, ఈ చివరి రోజు ఈ జిల్లాలో కురుమూర్తి వద్ద సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. నాలుగు పైలెట్ మండలాలలో వచ్చిన భూ సమస్య లను ఎలా పరిష్కరించగలుగుతామో జూన్ 2 తర్వాత మిగతా 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలెట్ చేయబోతున్నామని తెలిపారు. రైతులకి పూర్తి భద్రత కల్పించే విధంగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

2020లో వచ్చిన ధరణి చట్టానికి మూడున్నర సంవత్సరాలైనా భూ సమస్యలను పరిష్కరించే ఎలాంటి రూల్స్ లేవన్నారు. దొర నోటి నుంచి ఏది వస్తే అదే రూల్, రెగ్యులరేషన్ అని మంత్రి విమర్శించారు. కానీ ప్రతి భూ సమస్య పరిష్కారానికి భూభారతి చట్టంలో మార్గాలు ఉన్నాయన్నారు. జనవరి 4న చట్టాన్ని ఏర్పాటు చేసి వందరోజులలో విధి విధానాలు తయారుచేసి ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేశామని ఆయన స్పష్టం చేశారు. సాదా బైనమా అంశాలను ధరణిలో పొందు పరచలేదన్నారు. ఆ చట్టం అమలు కు ముందు, తర్వాత రెండు అప్పటి సీఎం కేసీఆర్ సాదా బైనామా ల కోసం ఆన్ లైన్ లో అప్లికేషన్ చేసుకోమని చెబితే రాష్ట్రవ్యాప్తంగా 9.26 లక్షల మంది సాదా బైనామాల పరిష్కారానికి అప్లికేషన్ చేసుకున్న రైతులు తహసిల్దార్ నుంచి కలెక్టర్, హైదరాబాద్ సిసిఎల్ఏ వరకు చెప్పులు అడిగేలా తిరిగిన బక్క చిక్కిన రైతు తన పెళ్ళాం మెడలోని మంగళ సూత్రాన్ని తాకట్టుపెట్టి హైకోర్టు కు వెళ్తే ధరణి లో అసలు సాదా బైనామా ల పరిష్కారానికి ప్రొవిజనే పెట్ట లేదని కోర్టు పేర్కొందని కానీ తాము తెచ్చిన కొత్త చట్టం లో సాదా బైనామా ల పరిష్కారానికి ప్రొవిజన్ ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అప్పుల భారం ఉన్నా కూడా పేదవాడి కలను సాకారం చేసేందుకు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పేదవారికి చెందిన భూమిని పేదవారికే ఇచ్చేందుకు భూ భారతి చట్టం తోడ్పడుతుందన్నారు. ఏ ఒక్క నిరుపేద రైతన్న ఏ ఆఫీస్ చుట్టూ తిరిగినవసరం లేదని, మీ ముందుకే అధికారులు వస్తారని అన్నారు. రైతులకు ఒక్క పైసా కూడా ఖర్చు లేనివిధంగా భూ భారతి చట్టం ద్వారా భూ సమస్య పరిష్కారానికి ఉపయోగ పడుతుందన్నారు. అప్లికేషన్ ఫారాన్ని అధికారులే అందజేస్తారని అన్నారు. భూ సమస్యలు శాశ్వతంగా.. సులువుగా పరిష్కారమయ్యే విధంగా భూభారతి చట్టం రూపొందించినట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో పైలెట్ గా ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని భూ భారతి చట్టం ద్వారా పరిష్కార మార్గాలను అధికారులు తెలియజేస్తారన్నారు.

జూన్ రెండవ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వం మండలాల్లో భూభారతి చట్టం సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జూన్ మూడవ తేదీన ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రతి భూ సమస్యల పరిష్కారానికి చట్టం ద్వారా అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో చట్టాలను అమలు చేసే బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు తీసుకువచ్చిన భూభారతి చట్టం అమలులో అధికారులు ఎలాంటి తప్పులు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అధికారులు ఎక్కడైనా తప్పు చేసినట్లయితే చర్యలు ఉంటాయన్నారు. భూభారతి చట్టం ద్వారా పేద ప్రజలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టం రైతుల చుట్టమని పేర్కొన్నారు. న్యాయమైన ప్రతి సమస్యను అధికారులు పరిష్కరించాలని సూచించారు. ధరణి లో రైతు తన సొంత భూమిని అమ్ముకునే వీలు లేకుండేదని, ఇప్పుడా సమస్య ఉండదు అన్నారు. ప్రతీ రైతుకు తన భూమి వివరాలతో కూడిన భుదార్ కార్డు ఇస్తాం అన్నారు

భూమి ఉన్నా మ్యాప్ లేక పోవడంతో సమస్యలు తలెత్తేవని, కానీ ఇప్పుడు సర్వే మ్యాప్ తప్పనిసరి అనే నిబంధన కొత్తచటంలో ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6000 మంది సర్వేయర్లను నియమించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి మండలానికి 10 మందికి తగ్గకుండా ప్రైవేట్ సర్వేయర్లను పంపిస్తామని, ప్రస్తుతం 362 మంది ప్రభుత్వ సర్వేయర్లు ఉన్నారని ఆయన తెలిపారు. అలాగే మరో వెయ్యి మందిని అపాయింట్మెంట్ చేస్తాం అన్నారు. దొర చెప్పిన మాట వినలేదని వీఆర్ఏలను రోడ్డున పడేశారని, అసలు రెవెన్యూ వ్యవస్థనే లేకుండా చేశారని విమర్శించారు. ఇప్పుడు మళ్ళీ రెవెన్యూ వ్యవస్థను తాము గాడిన పెడతామని, రాష్ట్రంలోని 10,956 రెవెన్యూ గ్రామాలకు గ్రామ రెవెన్యూ అధికారులను పంపిస్తామని, వారు ప్రతి ఏడాది డిసెంబర్ 31న జామా బందీ పద్ధతిలో ఆన్ లైన్ లో ఉన్న పాసుబుక్కు పహానిల ప్రింట్ తీసి, ఆ ఏడాదిలో జరిగిన భూమి అమ్మకాలు కొనుగోలు వివరాలను భద్రంగా పొందుపరుస్తారని మంత్రి వెల్లడించారు. ప్రతి రైతు కు పూర్తి భద్రత, నమ్మకం, విశ్వాసం కలిగే విధంగా మంచి చట్టాన్ని తీసుకువచ్చి అసెంబ్లీలో ప్రవేశపెడితే దొరల బండారం ఎక్కడ బయట పడుతుందో అని కొత్త చట్టాన్ని అడ్డుకునేందుకు అచ్చోసిన ఆంబోతులా బిఆర్ ఎస్ నాయకులు ఎలా ప్రవర్తించారో ప్రజలు చూశారని మంత్రి తెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన బి ఆర్ ఎస్ సభలో మాజీ ముఖ్యమంత్రి తనకు దుఃఖం వస్తుందని అన్నారని , దుఃఖం మహబూబ్నగర్ జిల్లా నుంచి మిమ్మల్ని ప్రశ్నిస్తున్న కే సి ఆర్ అసలు కేసీఆర్ కు ఎందుకు వస్తుంది ? తమ ప్రభుత్వం నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తున్నందుకా?. లేక మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తున్నందుకా.? 500 గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నందుకా? పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందుకా?.పేదలకి 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తున్నందుకా? సంవత్సరానికి4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నందుకా? రాజు యువ వికాసం కింద 3 నుంచి 4 వేల మంది నిరుద్యోగులకు ఆర్థిక సాయం చేస్తున్నందుకా ? మీరు 10 సంవత్సరాలలో ఇవ్వని విధంగా తాము 57686 వేల ఉద్యోగాలు ఇచ్చినందుకా ? మీరు 10 సంవత్సరాలలో 15 వేల కోట్లు రుణమాఫీ చేస్తే, తాము కేవలం 10 నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ చేసినందుకా? రైతు భరోసా కింద 12 వేలు ఇస్తున్నందుకా? లేక నీ సీఎం ఉద్యోగాన్ని పీకేశారని దుఃఖం వస్తుందా అని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఒకసారి ఆత్మ పరిశీల చేసుకోవాలని, ధనిక రాష్ట్రాన్ని అప్పులు చేసిపోతే, రాష్ట్ర పరిస్థితి ఆర్థికంగా బాగా లేకపోయినా తల తాకట్టుపెట్టి ప్రజల ముఖంలో సంతోషం చూడాలని ఇందిరమ్మ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కేసిఆర్ కు దుఃఖం వస్తుందట అని విమర్శించారు. ఇప్పటికైనా విషం కక్కే తాపత్రయాన్ని కెసిఆర్ మానుకుంటే మంచిదని ఆయన హితవు పలికారు. అంతకుముందు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అభ్యర్థన మేరకు మూడు కౌకుంట్ల, అడ్డాకుల, మూసాపేట మండలాలకు మండల కాంప్లెక్స్ భవనాలు మంజూరు చేస్తానని, అలాగే ఒక సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఏదో మండలంలో ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ధరణి దరిద్రాన్ని వదిలించుకోవడం కోసం.. భూభారతి చట్టాన్ని రైతుల చుట్టం చేసుకోవడం కోసం వచ్చామని, చట్టాన్ని అమలు చేసి ప్రజల కన్నీళ్లు తుడవాల్సిన బాధ్యత అధికారుల దేనని ఆయన స్పష్టం చేశారు. చాలామంది అధికారులు కూడా రైతు కుటుంబాల నుంచి వచ్చినవారే ఉంటారని, రైతన్నలను ఇబ్బంది పెట్టకుండా వారి సమస్యలను పరిష్కరించాలని మంత్రి సూచించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో గత అసెంబ్లీ ఎన్నికలలో తమ ఖమ్మం జిల్లా మాదిరిగానే మంచి ఫలితాలు వచ్చాయని, ఇకపై మళ్లీ ఏ ఎన్నికలు వచ్చినా.. ప్రజా ప్రభుత్వానికి మీరంతా ఇలాగే అండగా నిలబడాలని మంత్రి కోరారు. సదస్సులో దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు రైతు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు

రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసం భూ భారతి చట్టం ఏప్రిల్ 14న అమల్లోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ధరణి మహమ్మారి వలన సామాన్య ప్రజలు రైతులు తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరిగారని ఆయన అన్నారు. అధికారుల చేతుల్లో పరిష్కారం చేయుటకు అధికారాలు లేనందున సిసిఎల్ఏ హైదరాబాద్ కు పంపాల్సి వచ్చేదని, సిసిఎల్ ఏ వద్ద లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు

తెలిపారు. ఎన్నికల ముందు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర రెవెన్యూ మంత్రి ,రాష్ట్ర ముఖ్యమంత్రి మేధావులతో చర్చించి సులభతరంగా భూభారతి అనే మంచి చట్టాన్ని రైతులకు ఉపయోగకరంగా ఉండే విధంగా రూపొందించడం జరిగిందని తెలిపారు

ధరణి చట్టంపై రైతులకు అవగాహన కల్పించలేదని భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాల్లో భూ భారతి అర్. ఓ .ఆర్ చట్టం అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో చిన్న చింత కుంట మండలంలో కౌకుంట్ల మండలాల రైతులకు అవగాహన కలిగించేందుకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధరణిలో పరిష్కారం కాని సమస్యలకు భూభారతి చట్టం పరిష్కారం చూపుతుందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో 80 శాతం రైతులు భూ సమస్యలతో ఫిర్యాదులు అందజేస్తున్నారని ఆమె తెలిపారు ధరణి చట్టంలో అధికారులకు అధికారాలు లేక పరిష్కారం జరగలేదని, రైతులు సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి వచ్చేదని తెలిపారు భూ భారతి చట్టం ద్వారా తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు తహఃసిల్దార్ స్థాయిలో కాకుంటే ఆర్డిఒ, ఆర్డీవో స్థాయిలో పరిష్కారం కాకుంటే కలెక్టర్,కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాకుంటే సిసిఎల్ఏ దగ్గర అప్పిలుకు వెళ్లే విధంగా చట్టం వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు.

# జాతీయ కాంగ్రెస్ కులగణన వ్యతిరేకి

నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోంది. అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుంది. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముంది. శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనం. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదు. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లెవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదు. మోదీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలి. తెలంగాణసహా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన కులగణన సర్వేలో పారదర్శకత లేనేలేదు. రాజకీయ లబ్ధి కోసమే సర్వేలు నిర్వహిస్తూ తమకు అనుకూలమైన కులాల జనాభా పెంచుతూ, ఇతర కులాల జనాభాను తగ్గించే చూపే ప్రయత్నం చేశాయి. తద్వారా సమాజంలో కులాల మధ్య కుమ్మలాటలు, అస్థిర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలని ఈరోజు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయం. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు స్వాగతిస్తూ సహకరించాలని విజప్తి చేస్తున్నా.

## సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

## ఆర్టీసీలో సమ్మె సరికాదు..
## ఇప్పుడా పరిస్థితి లేదు

- సమస్యలపై కలిసి చర్చించుకుందాం
- రవాణామంత్రి పొన్న ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్30( **వెలుతురు**):

ఆర్టీసీ సమ్మె నోటిసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని.. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సమస్యల పరిష్కరానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని.. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం, ఆర్టీసీ పరిరక్షణ అంశాలపై కట్టుబడి ఉన్నామని అన్నారు. గత పదేళ్ళలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సమ్మెపై ఇప్పటివరకు శాఖ మంత్రిగా తనను ఎవరూ కలవలేదని.. డైరెక్ట్ గా లేబర్ కమిషన్ ను కలిసి నోటీ-స్ అందజేశారని అన్నారు. ఉద్యమకారుడిగా తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని.. ఆర్టీసీ కార్మికులతో సమాలోచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు పొన్నం ప్రభాకర్. సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని...ఆర్టీసీ రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని.. వాటిని కూర్చొని మాట్లాడుకుంటామని అన్నారు.

## కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కేంద్రం తలొగ్గిందని, కుల గణనకు అంగీకరించిందని ఆయన అన్నారు. మేము కుల గణన నిర్వహిస్తామని పార్లమెంట్‌లో చెప్పాము. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత కులగణనను ప్రకటించారని అన్నారు. కులగణనపై ఎంత - టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్‌గా మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని, కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. పెహల్గామ్ దాడికి పాల్పడినవారు సరైన మూల్యం చెల్లించుకోవాలని, ఉగ్రవాదంపై పోరుకు తమ మద్దతు ఉంటు-ందని చెప్పారు. ప్రధాన మంత్రి ఊగిసలాడకూడదని, అరకొర చర్యలు తీసుకోరాదని, పెహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారిని అమరవీరులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయాన్ని బాధిత కుటు-ంబీకులు తన ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు-వెల్లడించారు.

## కుల వర్ణ వివక్షణను రూపుమాపడం కోసం కృషి చేసిన మహానీయుడు మహాత్మ బసవేశ్వరుని బాటలో ప్రతి ఒక్కరు నడవాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్









**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
కుల వర్ణ వివక్షణను రూపుమాపడం కోసం కృషి చేసిన మహానీయుడు మహాత్మ బసవేశ్వరుని బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, పట్టణంలోని బసవేశ్వర చౌక్ వద్ద అధికారికంగా నిర్వహించిన బసవేశ్వర 892వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మ బసవేశ్వరుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... దుర్భరమైన జీవితాలు గడుపుతున్న ప్రజల బతుకుల్లో వెలుగులు నింపేందుకు సమాజంలో వివక్షతను రూపుమాపేందుకు కృషి చేసిన మహానీయుడు బసవేశ్వర అని అన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో సమాజంలో మార్పు కోసం ప్రతి పౌరుడు పాటుపడాలన్నారు. పలువురు బీసీ సంఘాల నాయకులు, లింగాయత్ సమాజ్ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు.

# గ్రూప్-1 అక్రమాలపై రంగంలోకి బండి సంజయ్

**భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు, తప్పిదాలు జరిగాయని అభ్యర్థుల ఆందోళన**

**జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రికి వినతుల వెల్లువ**

**అభ్యర్థుల ఆందోళనను పరిగణలోకి తీసుకున్న బండి సంజయ్**

**టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశంకు స్వయంగా లేఖ రాసిన కేంద్ర మంత్రి**

**అభ్యర్థులు లేవనెత్తిన సందేహాలను ఆ లేఖలో ప్రస్తావించిన సంజయ్**

**వారం రోజుల్లో సమగ్ర సమాచారాన్ని అందించాలని టీజీపీఎస్సీని కోరిన బండి**

**ఇప్పటికే గ్రూప్ 1పై హైకోర్టులో కొనసాగుతున్న విచారణ**

**టీజీపీఎస్సీ నుండి వచ్చిన సమాధానం ఆధారంగా గ్రూప్ 1 కేసులో ఇంప్లీడ్ పై నిర్ణయం తీసుకోనున్న కేంద్ర మంత్రి**



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అక్రమాలు, అవినీతి ఆరోపణలతోపాటు తీవ్రమైన తప్పిదాలు జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతోపాటు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రంగంలోకి దిగారు. వేలాది మంది అభ్యర్థులు ఆయనను కలిసి గ్రూప్ 1 అక్రమాలపై వినతి పత్రాలు అందజేస్తుండటంతోపాటు ఆ నియామకాలను రద్దు చేయాలని, మళ్లీ పరీక్షలు నిర్వహించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్న నేపథ్యంలో బండి సంజయ్ గ్రూప్ 1 పరీక్షా ఫలితాలపై టీజీపీఎస్సీ నుండి సమాచారం తెప్పించుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశంకు లేఖ రాశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విధానం, ఫలితాల విషయంలో అనేక అక్రమాలు, అవకతవకలు, తప్పిదాలు జరిగాయని, నిబంధనల ఉల్లంఘన జరిగిందని పేర్కొంటూ గ్రూప్ 1 అభ్యర్థులు పలుమార్లు తన దృష్టికి తీసుకొచ్చిన నేపథ్యంలో అభ్యర్థుల విజప్తులను, ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత టీజీఎస్పీఎస్సీ పైన ఉందని ఆ లేఖలో పేర్కొన్నారు. అందులో భాగంగా గ్రూప్ 1 పరీక్ష, ఫలితాలకు సంబంధించి ఈ కింది సమాచారాన్ని వారం రోజుల్లో పంపగలరని కోరుతూ పేజీల లేఖ రాశారు.

అందులో ప్రధానంగా మార్కుల ప్రకటన, నోటిఫికేషన్ ఉల్లంఘన, పరీక్షా పత్రాల మూల్యాంకనంలో జరిగిన పొరపాట్లతోపాటు ఉర్దూ మీడియంలో రాసిన అభ్యర్థులకు టాప్ ర్యాంకులు రావడాన్ని ఆ లేఖలో ప్రస్తావించారు. వీటికి సంబంధించి సమగ్ర సమాచారాన్ని వారం రోజుల్లో పంపాలని చైర్మన్ ను కోరారు. మరోవైపు హైకోర్టులో గ్రూప్ 1 కేసు విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో... టీజీపీఎస్సీ నుండి వచ్చిన సమాచారం ఆధారంగా అవసరమైతే తాను సైతం కేసులో ఇంప్లీడ్ కావాలని నిర్ణయించారు. అంతిమంగా గ్రూప్ 1 అభ్యర్థుల్లో ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని భావిస్తున్న బండి సంజయ్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో అవినీతి, అక్రమాలు, తప్పిదాలకు తావులేకుండా మెరిట్ ప్రాతిపదికగా ఉద్యోగ నియామకాలు జరిగేలా టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా పలు సందేహాలను వ్యక్తం చేస్తూ వాటిని నివృత్తి చేయాల్సిందిగా టీజీపీఎస్సీ చైర్మన్ ను కోరారు.

**ఆ అంశాలేమిటంటే....**

**1. మార్కుల ప్రకటన:**

-UPSC తరహాలో ఎంపికైన మొత్తం 563 మంది అభ్యర్థుల పూర్తి మార్కుల జాబితాను(పేర్లతోసహా) అందించగలరు.
-రీకౌంటింగ్ కు ముందునాటి జనరల్ ర్యాంకింగ్ జాబితా (GRL) మరియు ప్రొవిజనల్ మార్కుల జాబితా (PML) అందించగలరు. అట్లాగే నోటిఫికేషన్ యొక్క 15.2 & 15.3 నిబంధనలు ఉల్లంఘనకు కారణాలను వివరించగలరు.
అభ్యర్థులకు వచ్చిన మార్కుల జాబితాను మీడియం వారీగా అందించగలరు. ప్రిలిమ్స్ & మెయిన్స్ హాల్ టికెట్ నంబర్లు, పేరు, వయస్సు, మీడియం, లింగం, కేటగిరీ, ప్రతి పేపర్‌కు సంబంధించిన మార్కులు మరియు మొత్తం మార్కులతో సహా తెలియజేయగలరు.

**2. మూల్యాంకన ప్రక్రియ:**

-గ్రూప్ 1 పరీక్షల మూల్యాంకనానికి సంబంధించి మొత్తం దశల సంఖ్య, ప్రతి దశలో Evaluation జరిగిన రోజుల సంఖ్య, కేంద్రాలు లేదా పేపర్ వారీగా సమాచారం తెలియజేయగలరు. ప్రతిరోజు మూల్యాంకనకు ఉపయోగించిన గంటలు, మూల్యాంకనకారులకు ఇచ్చిన, మారిన సూచనలను తెలియజేయగలరు.
- పదవీ విరమణ పొందిన మూల్యాంకనకారులను ఎంపిక చేసిన ప్రమాణాలు ఏమిటి? బ్లూప్రింట్లు మీడియం స్పెసిఫిక్‌గా ఉన్నాయా లేక కేవలం ఇంగ్లీషులో మాత్రమేనా? ప్రతి పేపర్, ప్రతి మీడియంకు ప్రతి దశలో ఎంత మంది మూల్యాంకనకారులు ఉన్నారు? మూల్యాంకన సమయంలో ఉన్న CCTV ఫుటేజ్ భద్రత స్థితి ఏమిటి? గౌరవనీయ సుప్రీం కోర్టు ఆదేశించినట్లుగా UPSC స్థాయిలో మోడరేషన్ ప్రక్రియను పాటించకపోవడానికి కారణాలను తెలియజేయగలరు.

**3. హాజరు వివరాలు:**

– జనరల్ ఇంగ్లీష్ మరియు పేపర్లు 1–6కి పేపర్ వారీగా, మీడియం వారీగా హాజరు వివరాలను అందించగలరు. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు విధానం పాటించబడిందా లేదా? పాటించకపోతే కారణాలేమిటి? నమోదు అయిన హాజరులో ఉన్న వ్యత్యాసాలకు కారణాలను తెలియజేయగలరు.

**4. ఫలితాల ప్రకటనకు ముందు డేటా లీక్:**

– మార్చి 15, 2025న ఒక టెలిగ్రామ్ గ్రూప్‌లో 450కి పైగా మార్కులు పొందిన అభ్యర్థుల సంఖ్య (618) సోషల్ మీడియాలో పోస్టు చేయబడింది. మార్చి 30న విడుదలైన GRLతో ఇది సమానం. సున్నితమైన డేటా లీక్‌కు బాధ్యులైన వారిపై తీసుకున్న చర్యలను తెలియజేయగలరు.

**5. కోడ్ ఆధారిత మార్కుల నకిలీ లక్షణాలు:**

– 0–50 అంకెల తేడా ఉన్న హాల్ టికెట్ నంబర్ల కలిగిన 1,500కు పైగా అభ్యర్థుల జంటలకు ఒక్కటే మార్కులు రావడం, అంకె పదాంశాల వరకు సరిపోలేదని తెలిసింది. ఇది ఒక కోడెడ్ మార్కింగ్ అల్గోరిథం ఉపయోగించారని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. UPSC, APPSC లేదా గత TGPSC పరీక్షలలో ఇలాంటి ధోరణి కనుగొనబడలేదు. దీనికి కారణాలను వివరించగలరు.

**6. కేంద్రాల వారీగా అసమాన ఫలితాలు:**

– కోఠి ఉమెన్స్ కాలేజ్ (సెంటర్లు 18 & 19) నుంచి ఎంత మంది మెయిన్స్ పరీక్ష రాశారు. వారిలో ఎంత మందికి టాప్ 500లోపు ర్యాంకులు వచ్చాయి? వివరించగలరు. అట్లాగే మిగిలిన కేంద్రాల నుండి ఎంత మంది పరీక్ష రాశారు? వారిలో ఎంత మందికి టాప్ 500లోపు ర్యాంకులు వచ్చాయి. కోఠి ఉమెన్స్ కాలేజీలో పరీక్ష రాసిన వారికే అత్యధిక ర్యాంకులు వచ్చినట్లు మా దృష్టికి వచ్చింది? దీనిపై సమగ్ర వివరాలను అందించగలరు.


**7. అదనపు సమాచారం :**

– హాల్ టికెట్లు మరియు పరీక్ష కేంద్రాల కేటాయింపు యాదృచ్ఛికంగా జరిగిందా లేక మానవీయంగా కల్పించారా?
– UPSCలో హాల్ టికెట్ నంబర్లు స్థిరంగా ఉండగా, ఇక్కడ ప్రిలిమ్స్ నుంచి మెయిన్స్ వరకు ఎందుకు మార్పు జరిగింది?
– పరీక్ష కేంద్రాల వారీగా అభ్యర్థుల కూర్చునే పథకం, పర్యవేక్షణకారుల కేటాయింపు వివరాలు.
– పరీక్ష కేంద్రాల నుంచి వచ్చిన CCTV ఫుటేజ్ భద్రత స్థితి.
– సమాధాన పత్రాల కోడింగ్ విధానం, మరియు పేరు, జిల్లా కోడ్, పుట్టిన తేదీ వంటి వివరాలను ఎలా నిర్వహించారు?
TGPSCపై ప్రజలలో కొరవడిన విశ్వసనీయత, గతంలో జరిగిన ప్రశ్నాపత్రాల లీక్ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఈ వివరాలను ఈ లేఖ అందిన తేదీ నుంచి వారం (7) రోజుల్లోగా సమర్పించగలరని కోరుతున్నాను.



## తెలంగాణ నూతన సిఎస్ రామకృష్ణారావును సన్మానించిన రాచాల

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
తెలంగాణ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారిని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. బుదవారం హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సుదీర్ఘకాలం విశేష సేవలందించిన రామకృష్ణారావు గారిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, తనకున్న అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి సలహాదారు బడేసాబ్, సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మన్ గాలిగల్ల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం..

## కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ది కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది. కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్థాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్దతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్థకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ది అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడదానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్ధమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

## అగ్రవర్ణ కుట్రలకు నిలువెత్తు సాక్ష్యం బీసీ బిడ్డ నిమ్మల రాములుగౌడ్ మాజీ ఎమ్మెల్యే

నిమ్మల రాములుగౌడ్ బీసీబిడ్డ స్వాతంత్ర్య సమర యోధులు, బడుగు బలహీన వర్గాల రాజకీయ నాయకుడు మాజీ శాసన సభ్యులు చలకుర్తి నియోజక వర్గం(ఇప్పుడు నాగార్జునసాగర్ నియోజకవర్గం)

నల్గొండ జిల్లాలో జన్మించారు.

జననం:1920 నల్గొండ జిల్లాలో కొండయ్య గౌడ్ కొండమ్మ గౌడ్ దంపతులకు జన్మించారు

మరణం:08.02.1995

భార్య: నిమ్మల రాములమ్మగౌడ్

కొడుకులు కూతుళ్లు: హర్షవర్ధన్ గౌడ్, నరేంద్రగౌడ్, కొండయ్యగౌడ్, విజయగౌడ్, జయశ్రీ గౌడ్, ఇందిరాగౌడ్

రాములుగౌడ్ గారు1967లో జరిగిన ఎలక్షన్లో మొదటి సారి స్వత%ూ%త్ర %మీూ% గా 1972,1978 కాగ్రె%ూ%స్ అభ్యర్థిగా గెలిచారు. నల్గొండ జిల్లా సమగ్రాభివృద్ధికై ఆ జన్మాంతము పోరాటం సల్పిన అపర భగీరథుడు. స్వర్గీయ నిమ్మల రాములుగౌడ్ గారు.

నాగార్జునసాగర్ నిర్మాణ నిర్ణయంలో ప్రముఖ పాత్ర పోషించి తన సొంత నియోజక వర్గమైన నాగార్జునసాగర్ ప్రాంత




ప్రజలకు త్రాగునీరు, సాగునీరు అందించే కార్యక్రమానికి పట్టుదలతో కృషిచేసిన కార్యశీలి. జవహర్ లాల్ నెహ్రూ ప్రధానమంత్రి గారి కాలంలో సాగర్ ప్రాజెక్ట్ జాయింట్ అనుబంధ రిపోర్ట్ 1954 తీర్మాణాని శ్రీ వాసుదేవ రావు,కాసు బ్రహ్మానంద రెడ్డి మరియు శీలం సిద్ధారెడ్డి మరియు సన్నిహిత పార్టీ నాయకుల ద్వారా నల్గొండ జిల్లా కరువు ప్రాంత భూములకు సాగునీరు అందించుటకు అత్యంత కృషి చేసిన అపర భగీరథులు.

నిజమైన నాయకుడు 20 సంవత్సరాలు ఎమ్మెల్యేగా సేవలు అందించారు. తన వెంటే ఉంటు నమ్మక ద్రోహం చేసి వెన్నుపోటు పొడిచిన అగ్రకుల కుట్రదారు కందుకూరు జానరెడ్డిని ఓడించిన తరువాతే నేను తుదిశ్వాస విడిచేది అని శపథం చేసి ఎలక్షన్ లో జానారెడ్డి ని ఓడించి బీసీబిడ్డ రామ్మూర్తి యాదవ్ గారిని గెలిపించి తుది శ్వాస విడిచిన గొప్ప మనిషి నిమ్మల రాములు గౌడ్ గారు.

**సేకరణ:**

జక్కే వీరస్వామిగౌడ్
రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము
సెల్:9951229452

# సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ

- **కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్**

**కొత్తగూడెం,ఏప్రిల్30( వెలుతురు):**

మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం



ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్తాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించ బడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎండల్లో ఉపాధి కార్మికులు అవస్థ

- **కూలీలకు కనీస సౌకర్యాలు సున్నా**
- **కూలీ గిట్టకున్నా తప్పని పని**

**విజయవాడ,ఏప్రిల్30( వెలుతురు):**

ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎండలు తారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇళ్లకే పరిమితమైన ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడాది వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీటిని పట్టుకుని తవ్వకాలు నిర్వహించలేకపోతున్నామని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది. తాగునీటిని కార్మికులు వారి ఇళ్ల నుంచే తీసుకువెళ్తున్నారు. వేతనాలు ప్రతి రెండు వారాలకు ఒకసారి చెల్లించాల్సి ఉండగా ఆరేడు వారాలకు కూడా కొన్ని ప్రాంతాల్లో వేతనాలు రావడం లేదని కార్మికులు చెబుతున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పనలో జిల్లా యంత్రాంగం పట్టించు కోవడం లేదు. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# ఊరువదిలి..ఉపాధికోసం పరుగు

- **పట్టణాల్లో భవన కార్మికులుగా జీవనం**
- **హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ**

**విజయనగరం,ఏప్రిల్30( వెలుతురు):**


విజయనగరం జిల్లా పేరు చెప్పగానే కార్మికులు, వలసలు గుర్తుకు వస్తాయి. జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాథలు వినిపిస్తారు. ఊరిలో పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాధిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పనిదొరక్క వలస పోతున్నారని అనేక కుటుంబాల వారు చెబుతున్నారు. జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలస పోయాయి. వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు కనిపిస్తాయి. ఉపాధిహామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నవారు అధికం. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాథలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఈ పరిస్థితులు మారాల్సి ఉంది. స్వగ్రామంలోనే ఉపాధి దక్కేలా చూడాలని కోరకుంటున్నారు.

(ఆధ్యాత్మిక చింతన )

## వ్యసనం అనర్థ హేతువు

**తిరుమల,ఏప్రిల్30( వెలుతురు):**

సోమరిని ఎవ్వరూ ఏమీ చేయలేరు. కష్టపడే తత్వం లేని వారిని దేవుడు కూడా ఆదుకోలేడు. ఎవరో వస్తారని ఏదో చేస్తాని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా చేయగలిగిందేమీ ఉండదు.



## మహాత్మ శ్రీ బసవేశ్వర చూపిన మార్గంలో నడవాలి

- సమాజం మీద అవగాహన కల్పించిన మొదటి గురువు శ్రీ బసవేశ్వర
- రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** సమాజంలో ఉన్న అనేక మూఢాచారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేసిన ప్రముఖ సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవార మహాత్మా శ్రీ బసవేశ్వర 892 వ జయంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద శ్రీ బసవేశ్వర విగ్రహానికి జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ గారితో కలసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో సమాజం మీద అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడు అని, బసవేశ్వరుడు జగత్ గురువుగా వారు చూపిన మార్గంలో నడుస్తూ సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలని,అందరూ పరస్పరం గౌరవించుకుంటూ వారు ఇచ్చిన శాంతి సందేశం పాటించినట్లయితే ఎక్కడ ఉద్రిక్త వాతావరణలు ఉండదని అన్నారు. బసవేశ్వరుడి చరిత్ర తెలుసుకునే విధంగా ఉండాలని ఆకాంక్షిస్తూ బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరానికి తెలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్,బిసి సంక్షేమ శాఖ ఎం చంద్రశేఖర్, ఉప సంచాలకులు జి ఆశన్న, లింగాయతుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేయడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం

కటకం నర్సింగ్ రావు మన ఆలోచన సాధన సమితి (మాస్)



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగనన చేయడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని దీనికి సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గారికి మరియు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, కులగననను రాష్ట్ర ప్రభుత్వాల లాగా కాకుండా, కేంద్ర ప్రభుత్వమే పగడ్బంతిగా నిర్వహించాలని మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు గారు, కేంద్ర ప్రభుత్వానికి సూచించడం జరిగింది

## ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపిన రాచాల



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్వాగతించారు. కులగణన కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా ఎన్నో పోరాటాలు చేశామన్నారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని, ఇటీవలే ఢిల్లీలో నిర్వహించిన మహాధర్నాలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారు సైతం తమతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారని గుర్తు చేశారు. తెలంగాణ స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా కులగణన చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధాని నరేంద్ర మోదీ గారికి బీసీల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో త్వరలో ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని వెల్లడించారు.

## దేశవ్యాప్తంగా కులగణన హర్షణీయం

- కులగణనపై మొసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చెంపపెట్టు
- జనాభా, కులగణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు యాదవ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** స్వతంత్ర భారతదేశంలో 60ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల కులగణన చేపట్టలేదనీ, నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగనన తప్పులతడకగా మారిందని , కేంద్ర ప్రభుత్వమే జనాభా లెక్కల తో పాటు, కులగనన చేపట్టడం హర్షణీయమని, కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. జనాభా లెక్కలపై, కుల గణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న మేరకు బుధవారం రోజున ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. అణగారిన వర్గాలకు తామే పెద్ద దిక్కని ,ఛాంపియన్ అని చెప్పి బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లు కొల్లగొట్టిన చరిత్ర కాంగ్రెస్ కే ఉందన్నారు. దశాబ్ద కాలం దేశాన్ని ఏలిన కాంగ్రెస్ నాడుఅధికారంలో ఉన్నప్పుడు కుల గణన పై నోరెత్తలేదని, ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మొసలికన్నీరు కారుస్తుందని ఆయన మండిపడ్డారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలను , అణగారిన వర్గాలను అక్కున చేర్చుకున్న పార్టీ బిజెపి యే నన్నారు. 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసిందని , కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించిన చరిత్ర బిజెపి కిఉందన్నారు . ఎస్సీ , ఎస్టి , మైనార్టీ కులాలకు చెందిన రామ్నాథ్ కోవింద్ , ద్రౌపతి మురుము , అబ్దుల్ కలాం లను దేశ ప్రథమ పౌరులుగా, రాష్ట్రపతిగా చేసిన ఘనత చరిత్ర బిజెపి కి ఉందన్నారు. 60 శాతం మంది ఓబీసీ ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చిన పార్టీ బిజెపి అని పేర్కొన్నారు. 60 ఏళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు చేసింది ఏమీ లేదన్నారు. ఆయా వర్గాలపై మొసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి నేడు చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టడానికి ఎన్డీఏ ప్రభుత్వమే శ్రీకారం చుట్టిందన్నారు. ఇది హర్షణీయమ నీ, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల ఓబీసీలకు గొప్ప గుర్తింపు, రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తు, మోదీ కి, కేంద్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అణగారిన వర్గాలకు అండగా ఉండే ఏకైక పార్టీ బిజెపి అనే విషయం కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో నిరూపితమైందన్నారు.

# జాతీయ జన గణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం

- మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశాం కుల గణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారింది ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది ఇది తెలంగాణ ప్రభుత్వ విజయం...తెలంగాణ ప్రజల విజయం 1931 లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగింది.. ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రి గారికి ,ఉప ముఖ్యమంత్రి గారికి సహచర మంత్రులకు ,పార్టీ కి ధన్యవాదాలు ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు రాబోయే జన గణన లో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతున్న

## సారథి పోర్టల్ ను ఆధునీకరించి తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

*అగ్నివీర్ లకు లైసెన్స్ లతో పాటు హెల్మెట్ లు అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్*



**వెలుతురు సికింద్రాబాద్ ఏప్రిల్ 30:** తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయంలో సారథి పోర్టల్ ను , ఆధునీకరించి తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్ అగ్నివీర్ లకు లైసెన్స్ లతో పాటు హెల్మెట్ లు అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ , రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్ ,రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి ,కంటోన్మెంట్ సీఈవో ఇతర అధికారులు ,ముఖ్యనేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున రవాణా శాఖను కేంద్రం రాష్ట్రం కలిసి నడుపుతాయి దేశంలో పరివాహన్ సారథి అనే పోర్టల్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది దేశంలో ఇప్పటికే 28 రాష్ట్రాలు సారథి ను అమలు చేస్తున్నాయి గతంలో సారథి పోర్టల్ ను ఎప్పుడో అమలు చేయాల్సింది.. ఆలస్యం జరిగింది ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తరువాత సారథి పోర్టల్ పై నిర్ణయం తీసుకొని ప్రారంభించుకోవడం జరిగింది భారతదేశ రవాణా చట్టానికి సంబంధించిన సమాచారం లోపల మనం కూడా అంతర్భాగం అయ్యాం దేశ వ్యాప్తంగా రవాణా పరమైన మార్పులు నిర్ణయాలు వాహనాల సమాచారం ,రవాణా శాఖ కు సంబంధించిన మొత్తం సమాచారం మన దగ్గర తెలుసుకునే అవకాశం ఉంది గతంలో తెలంగాణ కి వాహన సారథి సభ్యులుగా చేరడం వల్ల రవాణా అంశాల్లో దేశంలో భాగస్వామ్యులం అయ్యాం ప్రతి రోజు కనీసం 20 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి వందలాది మంది వైకల్యం పొందుతున్నారు.. ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు రోడ్డు మాసోత్సవాలు ద్వారా రోడ్డు భద్రత కార్యక్రమాలు చేపట్టాం.. రోడ్డు భద్రత పై అవగాహన కల్పించి ప్రాణాలు కాపాడేలా స్కూల్ స్థాయి నుండి కార్యక్రమాలు చేపట్టాం రవాణా శాఖ రూల్స్ పట్ల ఆవాహన కలిగేలా కార్యక్రమాలు చేపట్టాం పిల్లలు ఇప్పటి నుండే చెప్పకపోతే తరువాత అవగాహన కల్పించలేం రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం ప్రతి పాఠశాలలో స్కూల్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం మారుతున్న సాంకేతిక విప్లవం లో రోడ్ నిబంధనలు పాటించకపోతే లైసెన్స్ లు రద్దు చేసి కఠిన చర్యలు తీసుకుంటాము హైదరాబాద్ మరో ఢిల్లీ కావద్దని అక్కడ కాలుష్యం తో ఇబ్బందులు పడుతున్నారని దేశంలోనే మొదటి ఈవీ పాలసీ తీసుకొచ్చాం ఈవి వాహనాలకు జీరో టాక్స్ చేశాం వందల కోట్లు నష్టం వచ్చిన హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ఇబ్బంది కలగద్దని ఈవీ పాలసీ తీసుకొచ్చాం 15 సంవత్సరాలు దాటిన వాహనాల పై స్కాప్ పాలసీ తీసుకొచ్చాం ప్రజల సహకారం లేకపోతే ఏది సాధ్యంకాదు రవాణా నిబంధనలు పాటిస్తూ మనం సురక్షితంగా ఇంటికి వెళ్లేలా రవాణా నిబంధనలు పాటించండి రవాణా శాఖ సేవలు ఆన్లైన్ అందించడం ద్వారా మధ్యవర్తి లేకుండ పారదర్శకంగా అందిస్తుంది రవాణా శాఖ ఆర్టీసీ లో ఉచితంగా బస్సు సౌకర్యం అందిస్తున్నాం రోడ్డు ప్రమాదాల రహిత తెలంగాణగా మారుస్తాం.

# జనాభా లెక్కలతోనే కులగణన

- కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం
- సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ
- వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్
- పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య



**న్యూఢిల్లీ,ఏప్రిల్30( వెలుతురు):** దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. భారత్–పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.

## వైభవంగా దేవినేని కుమారుడి వివాహం

**వధూవరులను ఆశీర్వదించిన రేవంత్**

**విజయవాడ,ఏప్రిల్30( వెలుతురు):** తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు– తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.



**బుధవారం రోజున సచివాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా భాద్యతలు స్వీకరించిన రామకృష్ణారావు గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ మీ కోలా రమేష్ గౌడ్**

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:

## బీజేపీ పార్టీతో కులగణన ప్రక్రియకు అనుకూలంగా మెప్పించిన ఘనత ఆర్ కృష్ణయ్య గారిదే

- యావత్ బిసి సమాజం ఆర్ కృష్ణయ్య గారికి రుణపడి ఉంటాం
- బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** బీజేపీ పార్టీతో కులగణన ప్రక్రియకు అనుకూలంగా మెప్పించిన ఘనత ఆర్ కృష్ణయ్య గారిదే, యావత్ బిసి సమాజం ఆర్ కృష్ణయ్య గారికి రుణపడి ఉంటాం, కేంద్రంలో బీసీలకు అనుకూలంగా ప్రకటన చేయించడం కీలక బాధ్యత ఉందని గడిచిన రెండు నెలల క్రితం నుండి కృష్ణయ్య మోడీ అమిత్ షా గారితో వెంటపడి మరి ఈ ప్రకటన చేయించారని ఈ ప్రకటన చేయించడంలో తన బాధ్యత ఉందని బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి గౌడ్ అన్నారు.

## రాళ్ల బండి మహేంద్రను పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** మావల మాజీ సర్పంచ్, బిజెపి సీనియర్ నేతగా పనిచేసి రెండు రోజుల క్రితం అకాల మరణం పొందిన రాళ్ల బండి సుదర్శన్ కుటుంబాన్ని మంగళవారం స్థానిక శాసనసభ్యులు పాయల్ శంకర్ పరామర్శించారు. సుదర్శన్ కుమారుడు రాళ్ల బండి మహేందర్ ను పరామర్శించి గతంలో పార్టీకి సుదర్శన్ చేసిన సేవలు గురించి ప్రస్తావించారు. రాళ్ల బండి సుదర్శన్ గారితో మంచి అనుబంధం ఉందని ఆయన మృతి తీరనిలోటని పాయల్ శంకర్ పేర్కొన్నారు.



## టెన్త్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన ఈదులకంటి ప్రణతి

**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 30:** నల్లగొండ జిల్లా మునుగోడు మండలం ఎలగల గూడెం గ్రామానికి చెందిన ఈదులకంటి కైలాసం కృష్ణవేణి దంపతుల కుమార్తె ఈదులకంటి ప్రణతి 2024–25 టెన్త్ పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 556 మార్కులు సాధించి అత్యధికంగా ప్రతిభను కనపరిచింది అందుకుగాను ఆమె చదివిన శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ సతీష్ మరియు స్కూల్ ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు అదేవిధంగా ఆమె సొంత గ్రామమైన ఎలగల గూడెం ప్రజలు అభినందనలు తెలిపారు



# భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిది...

- భూమి ఉన్న ప్రతి రైతు కు భూ భద్రత...
- మనిషికి ఆధార్ కార్డు మాదిరే భూమికి భూదార్..
- భూ భారతి చట్టం - 2025 అవగాహన సదస్సు లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ...



**కూకట్ పల్లి ఏప్రిల్ 30 వెలుతురు:**
శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన భూ భారతి చట్టం – 2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి , శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, జగదీశ్వర్ గౌడ్, నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ భూ భారతి – కొత్త ఆర్ ఓ ఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు. భూ భారతి చట్టం.. రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని తెలిపారు. భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూ భారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనది అన్నారు. రైతు కు ఒక వేళ అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చు అని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ ,సి సి ఎల్ ఏ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చు అని, భూమి హక్కులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలంగాణ భూ భారతి చట్టం ద్వార భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనానికి అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు. ఇకపై భూ వివాదాలకు స్థానం లేకుండా భద్రమైన భూమి హక్కులు అందరికీ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చన్నారు. జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు.గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు. లేదంటే ఆర్డీవో, కలెక్టర్లకు అప్పీల్ చేసుకోవచ్చన్నారు. భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకొని దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ లు, చంద్రారెడ్డి, శ్రీనివాస్ ,అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికులకు, శ్రమైక జీవులకు మే డే శుభాకాంక్షలు

- మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
మే డే సందర్భంగా ప్రపంచ కార్మికులకు, శ్రమైక జీవులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొన్న తీవ్రమైన పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల జ్ఞాపకార్థంగా మే డే జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ఆర్టీసీ డ్రైవర్లకు , కండక్టర్లకు వారి సంక్షేమం ,హమాలీ వర్కర్స్ ఇతర కార్మిక లోకం సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రపంచం మనుగడ సాధిస్తోంది అంటే అందుకు కారణం పునాది వేస్తున్న కార్మిక, కర్షక లోకమేనని వారి సేవలే లేకపోతే ప్రపంచం స్తంభించిపోతుందని వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కార్మిక లోకానికి ఆయన మే డే శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ అభినందనలు





**కొల్హారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 30:**
మండల వ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కొల్హారం ఎంఈఓ సత్యనారాయణ అభినందనలు తెలిపారు. మండల పరిధిలోని వరిగుంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వి నందిని 554 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించగా, మండల కేంద్రమైన కొల్హారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ్ కుమార్ 552 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ఎంఈఓ బుధవారం వారిని మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయానికి పిలిపించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 475 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 456 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. మండలంలో 96 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. బాలురు 95.54 శాతం ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 96.34 శాతంతో ముందంజలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తో పాటు ఉపాధ్యాయులు యాదగిరి, సిబ్బంది రాజశేఖర్, సంపత్, సాయికుమార్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో సత్తా చాటిన రంజోల్ విద్యార్థులు



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 39:**
2014–25 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని రంజోల్, ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాను సింగ్ వివరాలు వెల్లడించారు. వారు మాట్లాడుతూ మా పాఠశాల నుండి ఇంగ్లీష్ మరియు ఉర్దూ మీడియం నుండి మొత్తం 43 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యారన్నారు. అందులో మొత్తం 43 మంది విద్యార్థులు పాసై 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. బి. వినాయక, ఇంగ్లీష్ మీడియం 600 గాను 531 మార్కులు, సూఫియా ఫరహీన్, ఉర్దూ మీడియం 600 గాను 522 మార్కులు సాధించారని తెలిపారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు పాఠశాల పిల్లల పనితీరు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. %ఖాజ% ఇంచార్జ్ వై రవి ప్రకాష్, జి నరసింహులు ను ఈ అద్భుతమైన విజయానికి సిబ్బంది సభ్యులందరూ అభినందించారు. ఈ సందర్భంగా ఖాజా నిజాముద్దీన్ గజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు, పదవ తరగతి ఉపాధ్యాయులకు, సిబ్బందికి, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## రామన్నపేట డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు కిషన్ ధిరావత్ కు డాక్టర్ పట్టా



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 30**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రామన్నపేట చరిత్ర అధ్యాపకులు కిషన్ ధీరావత్ కు డాక్టరేట్ లభించిన సందర్భంగా, కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ఆచార్య జి.దయాకర్ పర్యవేక్షణలో నిజాం రాజ్యంలో గ్రామీణ ఋణగ్రస్థత' అను అంశంపై పరిశోధన చేసినందుకు గాను ఆ విశ్వవిద్యాలయం కిషన్ కు డాక్టరేట్ ప్రకటించింది.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం మాట్లాడుతూ, కళాశాల స్థాయిలో బోధనతో, పాటు పరిశోధన కూడా ప్రతి అధ్యాపకుడు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సాధారణ కుటుంబం నుండి ఎంతో శ్రమించి విద్యారంగంలో అత్యున్నతమైన డాక్టరేట్ పట్టా సాధించడం గర్వకారణమని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,ప్రతి అధ్యాపకుడు పరిశోధనా రంగంలో రాణించినప్పుడే అధ్యాపకునికి సరైన గుర్తింపు ఉంటుందని, అలాంటి పరిశోధన చేసి కళాశాలకు మంచి గుర్తింపును తీసుకొచ్చారని అన్నారు. సన్మాన గ్రహీత డాక్టర్ కిషన్ ధీరావత్ మాట్లాడుతూ, తన తల్లి దండ్రులు చూపిన దారిలో పయనించి ఎంతో శ్రమించి చదువుకున్నానని, ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును వదిలిపెట్టకుండా ఉండడం వల్లనే తాను ఈరోజు డాక్టరేట్ పట్టా పొందడం జరిగిందని అన్నారు. తనకు సహకరించిన తన శ్రీమతితో పాటు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి డాక్టర్ చెనగోని వెంకట్ గౌడ్, పరిపాలనాధికారి జి. కరుణాకర్, అధ్యాపకులు డాక్టర్ ఎం. రత్న మంజుల, డాక్టర్ జెసి బాబు, డాక్టర్ ఎన్. లక్ష్మీ నీలిమ,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ జి. సునిత, ఎం.అనిత, డాక్టర్ పి. బ్రహ్మం,డాక్టర్ ఎం. రవీందర్ రావు,డాక్టర్ రాచమల్ల శ్రీను,టి.శ్రీనివాస్, ఎం.ఆంజనేయులు, కరుణాకర్ రెడ్డి,ఫయాజ్, షరీఫ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లామంత్రులను విమర్శించే స్థాయి చిరుమర్తికి లేదు

- జిల్లా కలెక్టర్ పై ఆరోపణలు చేయడం శోషనీయం
- తాజా మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 30**
జిల్లా మంత్రులను విమర్శించే స్థాయి చిరుమర్తికి లేదని, జిల్లా కలెక్టర్ హనుమంతరావు పై ఆరోపణలు శోషనీయమని తాజా మాజీ రామన్నపేట సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బుధవారం జరిగిన భూభారతి సదస్సులో రైతులకు అవగాహన కల్పించేందుకు కలెక్టర్ హనుమంతరావు మాట్లాడితే, దానికి కూడా రాజకీయ రంగు పులిమి పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఐఏఎస్ అధికారులు, రాష్ట్ర ,జిల్లా స్థాయి అధికారులు ప్రజలలో తీసుకువెళ్లి దానిపై అవగాహన కల్పిస్తారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన మీకు అది కూడా తెలియనట్లు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఒక కలెక్టర్ ను కాంగ్రెస్ కార్యకర్తగా అని మాట్లాడడం తమ అవివేకానికి నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉనికి కోల్పోయి మతిభ్రమించి ఇష్టానుసారంగా దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో ప్రవేశపెట్టిన భూభారతిని రైతులు గుండెలకు హత్తుకొని సంతోష పడుతున్నారని తెలిపారు. ధరణిని నాలుగు గోడల మధ్య తప్పుల తడకగా సృష్టించి రైతులను కోర్టుల చుట్టూ చెప్పులు అరిగేలా తిప్పారని ఆమె ఆరోపించారు. రైతులకు మేలు చేస్తున్న ప్రజా ప్రభుత్వంను , జిల్లాలో చేస్తున్న మంత్రుల అభివృద్ధిని , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రతి పేద ప్రజల గడపలకు అందుతుంటే ఓర్వలేక ఆరోపణలు చేయడం తన స్థాయికి తగదన్నారు. ధరణిని అడ్డం పెట్టుకొని భూ కబ్జాలకు పాల్పడింది బిఆర్ఎస్ నాయకులు కాదా అని ఆమె ప్రశ్నించారు. ఇప్పటికే నకిరేకల్ నియోజకవర్గం ప్రజలు ఓడగొట్టి ఇంట్లో కూర్చో పెట్టారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమాలపై మరోసారి దిగజారుడు మాటలు మాట్లాడితే, ప్రజలు రాజకీయంగా భూ స్థాపితం చేయడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి జమీరొద్దీన్, మాజీ ఎంపీటీసీ ఎండి రేహాన్, నాయకులు వనం చంద్రశేఖర్, రామిని రమేష్, ఎండి అక్రమ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టె సంతోష్, సాల్వేరు లింగం,ఎండి నాసర్, గొలుసుల ప్రసాద్, కేశవదాసు వెంకటేశం, అబ్రహం కుమార్, మిర్జా ఖదీర్ బేగ్, ఎండి అజర్, గురుకు శివ, ఉదయ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకట్రామయ్య చెరువుశిఖమును కబ్జా నుండి కాపాడాలి

సొసైటీ చైర్మన్ కందుల హనుమంతు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 30**
మండల కేంద్రంలో బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో, బుధవారం రామన్నపేట వెంకట్రామయ్య చెరువు అక్రమ కబ్జాలకు గురవుతున్నదని, కబ్జా ప్రదేశం కి వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కందుల హనుమంతు మాట్లాడుతూ 78 సర్వే నెం.లో .60 ఎకరాల 10 గుంటల విస్తీర్ణం కలిగిన వెంకట్రామయ్య చెరువును కొంతమంది ఎస్సీ. బీసీ . మైనార్టీసామాజిక వర్గాలకు చెందిన అధికార పార్టీ అండతో, అక్రమ ధ్రువీకరణలతో, అక్రమ పర్మిషన్లతో,నిర్మాణాలు చేపడుతున్నారు. 60 ఎకరాల పైచిలుకు చెరువు శిఖమును ఇప్పటికీ ,20 వరకు. కబ్జాకు గురైంది. చెరువు నీటిమట్టం పెరిగితే ఆయకట్ట చుట్టూ వందల ఎకరాలకు ఉపయోగపడుతూ, మచ్చ కార్లకే కాదు .సబ్బండ కులాలకు సకల జీవులకు రైతులకు, కూలీలకు ఎంతో ఉపయోగపడే.చెరువును అక్రమ కబ్జాల నుండి కాపాడాలని, ఎన్నిసార్లు కలెక్టర్ కి. ఆర్డీవో కి. తాసిల్దార్ కి గ్రామ పంచాయతీ సెక్రెటర్ కి నల్గొండ.ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏఈ డి,ఈ ఈ కి విన్నవించుకున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇకనైనా కబ్జాదారులకు. నోటీసులిచ్చి అక్రమ నిర్మాణాలు తొలగించి, అక్రమ కబ్జాలను అరికట్టాలని, బాబ్ జోన్ పరిధిలోకితీసుకోవాలని, వారు.డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పిట్టల మచ్చ గిరి, డైరెక్టర్ రేపాక రాజు, .పెద్ద బోయిన మీనమ్మ, మాజీ ఉపాధ్యక్షులు యాట ఇస్తారీ, జవాజి శ్రీకాంత్, జినుకల రాములు, బోళ్ల సైదులు, బోళ్లవెంకన్న, రేపాక పోచమ్మ, కందుల లలిత, రాములమ్మ, యాటభాగ్యమ్మ, పద్మ, మంగమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా బసవేశ్వర జయంతి కార్యక్రమం

- లాల్ బహదూర్ రామన్నపేట ఎమ్మార్వో



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 30**
తహసిల్దార్ కార్యాలయం నందు బసవేశ్వర జయంతి కార్యక్రమం రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ అధ్యక్షతన వారి సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించినారు. అనంతరం వారు మాట్లాడుతూ, బసవేశ్వరుడు ఒక గొప్ప వ్యక్తి అని గొప్ప సమాజ సేవ చేసిన వ్యక్తి అని ఎవరైతే సమాజ సేవ చేస్తారు. వారు భౌతికంగా లేకపోయినా వారి పేరు ఎల్లప్పుడూ జీవించి ఉంటుంది.అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గాలయ్య, డిప్యూటీ తహసిల్దార్ ఆర్ ఐ లు శోభ, రాజేశ్వర్, వీరశైవ లింగాయత్, లింగ బలిజ, సమాజం మోటకొండూరు మండల అధ్యక్షులు ఆకుల కోటేశ్వర్, రామన్నపేట మండల గౌరవ అధ్యక్షులు పుట్నాల.భద్రయ్య,మండల కోశాధికారి రామ్ కాశీశ్వర్, ప్రముఖ న్యాయవాది తెలంగాణ ఉద్యమ నేత కునూరు శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ కూలీలకు మజ్జిగ పాకెట్ల పంపిణీ..

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 30:**
రామక్రిష్ణకాలనీ లో ఉపాధి పనుల్లో పాల్గొంటున్న కూలీలకు రామక్రిష్ణకాలనీ బీజేపీ కార్యకర్తలు బుధవారం మజ్జిగ పాకెట్ల ను పంపిణీ చేసారు. గ్రామ శివారు లో ప్రాంతాల్లో రెండు చోట్ల జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీ డబ్బుల చెల్లింపుల విషయం లో వారితో మాట్లాడినట్లు బీజేపీ మండ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరచారి తెలిపారు. సకాలంలో కూలీ డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబందిత ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు.సీనియర్ నాయకులు ఎడ్ల భూంరెడ్డి, వేల్పుల ఓదయ్య, దుర్గుంటి శేఖర్ రెడ్డి,బోళ్ల శంకర్,సిద్ద శ్రీనివాస్,రేవెళ్లి అంజి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శ్రీ బసవేశ్వర స్వామి వారి శుభాశీస్సులు అందరికి ఉండాలి

- ఎమ్మెల్యే మాణిక్ రావు





**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడు అని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు పేర్కొన్నారు. 892వ బసవ జయంతి సంధర్బంగా జహీరాబాద్ పట్టణములోని లింగయత్ సమాజ్ వారి ఆధ్వర్యంలో స్థానిక బసవేశ్వర ఆలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. బసవ వాదాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ జహీరాబాద్ లింగాయత్ సమాజ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన డాక్టర్ మదుపతి. బస్వరాజ్ లింగయాత్ సమాజ్ వారితో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం రాష్ట్రీయ బసవ దళ్ వారి ఆహ్వానం మేరకు దత్తగిరి కాలనీ లో బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ...మహాత్మా బసవేశ్వరుడు 12వ శతాబ్దంలోనే కుల వివక్షతను వ్యతిరేకించి ధనిక, పేద, అందరూ సమానమే అని చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. శ్రీ కళ్యాణ బసవేశ్వరుడు బసవ జయంతి సందర్భంగా మహనీయునికి ఘనమైన నివాళులు అర్పించారు. శ్రీ బసవేశ్వర స్వామి వారి శుభాశీస్సులు అందరికి ఉండాలని కోరుకుంటూ బసవ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సీడీసీ చైర్మన్ ఉమకాంత్ పాటిల్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, సీనియర్ నాయకులు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మహిళ నాయకురాలు పద్మజ, మాజీ సర్పంచ్ లు ప్రభు పటేల్,అప్ప రవ్ పాటిల్,అశోక్ పటేల్, లింగాయాత్ సమాజ్ అధ్యక్షులు రాజు శెట్కార్, ప్రధాన కార్యదర్శి సుభాష్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ శ్రీ బసవేశ్వరుడి చూపిన మార్గంలో నడవాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.. సిద్దం.ఉజ్వల్ రెడ్డి...
- మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్...



**జహీరాబాద్ టౌన్ ఏప్రిల్ 30:** రాష్ట్రీయ బసవ దళ్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పటేల్ ఆహ్వానం మేరకు మంగళవారం పట్టణం లోని బసవ మంటపంలో జరిగిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.. సిద్దం.ఉజ్వల్ రెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా డా..సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ ముందుగా బసవ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమతత్వం, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని విశ్వమానవాళికి ప్రబోధించిన మహాత్మ శ్రీ బసవేశ్వరుడి చూపిన మార్గంలో నడవాలాన్నారు. బసవేశ్వరుడి జయంతి సందర్భంగా రక్త దాన కార్యక్రమాలు చేయడం ఒక పుణ్య కార్యం అని, బసవ జయంతి పురస్కరించుకొని రాష్ట్రీయ బసవ దళ్ వారు ప్రతి సంవత్సరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజశేఖర్, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్ పాటిల్, రంగా అరుణ్ కుమార్, కుతుబోద్దిన్, తాజోద్దిన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, నర్సింహా యాదవ్, బి.జి.సందీప్, రాష్ట్రీయ బసవ దళ్ తెలంగాణ అధ్యక్షులు శంకర్ పటేల్, రాష్ట్రీయ బసవ దళ్ డాక్టర్ శర్నప్ప, వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సచిన్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బసవ జయంతి శోభయాత్ర లో పాల్గొన్న సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** రాష్ట్రీయ బసవ దళ్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పటేల్ గారి ఆహ్వానం మేరకు బసవేశ్వరుడి జయంతి పురస్కరించుకుని బుధవారం పట్టణం లో నిర్వహించిన శ్రీ బసవేశ్వరుడి శోభయాత్రలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పటేల్, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, అక్షయ్ జాడే,మల్లికార్జున్, జమిలాలోద్దిన్, రాష్ట్రీయ బసవ దళ్ తెలంగాణ అధ్యక్షులు శంకర్ పటేల్, రాష్ట్రీయ బసవ దళ్ డాక్టర్ శర్నప్ప, వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సచిన్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక వ్యత్యాసాలను నిరసించిన వాడు బసవేశ్వరుడు



**కొల్చారం, వెల్తురు న్యూస్ ఏప్రిల్ 30:** సాంఘిక వ్యత్యాసాల నిరసించినవాడు బసవేశ్వరుడని వీరశైవ లింగాయతులు అన్నారు. మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామం లో బుధవారం వీరశైవ లింగయత్ ల ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర 892 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జగద్గురు మహాత్మ బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం టేక్మాల్ సిద్దప్ప మాట్లాడుతూ సమాజం లో లింగ, వర్ణ, కులం లాంటి బేధాలు ఉండకూడదనే బసవేశ్వరుడు కుల నిర్ములన కోసం పోరాడారని తెలిపారు. వీర శైవులను విశ్వ వ్యాప్తం చేసిన మహెూన్నత వ్యక్తి బసవేశ్వరుడని కొనియాడారు. లింగాయత్ సమాజాన్ని ఓబీసీ లో కలపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మల్లప్ప, దొడ్ల ఆంజనేయులు, శివప్ప గారి సతీష్ కుమార్, టేక్మాల్ శివ శంకర్, దొడ్ల వీరేశం, దొడ్ల జైపాల్, టేక్మాల్ సిద్దప్ప, ఆరె దత్తు రావు, ఆయిలి శేఖర్, దొడ్ల సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

## సట్ల లక్ష్మి పార్థివదేహానికి చిలువేరు సమ్మి గౌడ్ నివాళులు





**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 30:** కేసముద్రం మండలం కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీను మాతృమూర్తి సట్ల లక్ష్మి మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ నివాళు లర్పించారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారిని ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూల భూలోక రెడ్డి,మాజీ ఎంపీటీసీ మేడి ఉపేందర్,బాలాజీ రెడ్డి, మాజీ సర్పంచ్ శోభన్, శ్రీరామ్ రెడ్డి తదితరులు ఉన్నారు...

# కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి

- అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ మంజూరు చేయండి
- ఖేలో ఇండియా కింద శాతవాహన వర్శిటీలో మల్టీపర్పస్ హాల్ మంజూరు చేయండి
- కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్
- సానుకూలంగా స్పందించిన మన్సూక్ మాండవీయ
- ప్రధానమంత్రి ఆమోదం అనంతరం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ
- సింథటిక్ ట్రాక్, మల్టీపర్పస్ హాలు ఏర్పాటుపైనా తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడి





**న్యూఢిల్లీ వెలుతురు ఏప్రిల్ 30:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయకు మరోమారు విజప్తి చేశారు. దీంతోపాటు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అట్లాగే శాతవాహన వర్శిటీలో "ఖేలో ఇండియా" కింద మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజప్తి చేశారు. న్యూఢిల్లీలో కొద్దిసేపటి క్రితం మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్ పై మూడు అంశాలకు సంబంధించి చర్చించారు. కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై గతంలోనే కేంద్ర కార్మిక మంత్రిని బండి సంజయ్ కలిసిన విషయం తెలిసిందే. ఈరోజు మరోసారి ఈ అంశంపై చర్చించారు. కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మెడికల్ హబ్ గా మారిందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి అత్యధిక మంది ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ కు విచ్చేస్తున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో బీడీ కార్మికులు, నేత కార్మికులుసహా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంవల్ల తమ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. ప్రస్తుతం ఈ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది కార్మికులు వైద్య చికిత్సకు నోచుకోకుండా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

అనంతరం అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం అంబేద్కర్ స్టేడియంకు వేలాది మంది వస్తుంటారని, వారి సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని విజప్తి చేశారు. "ఖేలో ఇండియా" పథకం కింద కరీంనగర్ లోని శాతవాహన వర్శిటీలో రూ.16 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ హాల్ ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారని చెప్పారు. దీనిపై స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(SAI) అధికారులు ఇటీవల శాతవాహన వర్శిటీని సందర్శించి మల్టీపర్పస్ హాలు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై నివేదికను రూపొందించి కేంద్రానికి పంపిన విషయాన్ని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. బండి సంజయ్ విజప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ కరీంనగర్ లో ఈఎస్ఐ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపామని, ఆమోదం లభించిన వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, శాతవాహన వర్శిటీలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు అంశాలను త్వరితగతిన పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయ ఆదేశించారు.

# మే 22న కరీంనగర్ లో హిందూ ఏక్తా యాత్ర

- భారీ ఎత్తున నిర్వహణకు ఏర్పాట్లు షురూ...
- వేలాది మంది యాత్రలో పాల్గొంటారని అంచనా
- ఏక్తా యాత్ర గోడ ప్రతిని ఆవిష్కరించిన ఆర్ఎస్ఎస్, వీహెచ్ పీ నేతలు
- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నేతలు, కుల సంఘాల నాయకులు, పురోహితులు...
- హిందూ ఏక్తా యాత్రను కనీవినీ ఎరగని రీతిలో సక్సెస్ చేస్తామన్న కుల సంఘాల నేతలు



**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 30 :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను ఈసారి కనీవినీ ఎరగని రీతిలో నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా మే 22న కరీంనగర్ లో "హిందూ ఏక్తా యాత్ర" నిర్వహించాలని నిర్ణయించారు. వేలాది మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్న నిర్వాహకులు అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా బుధవారం రోజు కరీంనగర్ లో "హిందూ ఏక్తా యాత్ర" పోస్టర్ ను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కరినగర్ విభాగ్ సహా సంఘ చాలకులు డాక్టర్ సి.హెచ్ రమణాచారి, విశ్వహిందూ పరిషత్ కరినగర్ జిల్లా అధ్యక్షులు ఇ. మధుసూదన్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోబక్క, మాజీ మేయర్లు యాదగిరి సునీల్ రావు, డి. శంకర్, వాసాల రమేష్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ళపు రమేష్, మాజీ కార్పొరేటర్ వంగల పవన్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, కన్నబోయిన ఓదెలు, కొట్టే మురలీకృష్ణ, కరీంనగర్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కరండ్ల మధుకర్, పుప్పాల రఘు, నాంపల్లి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు సోమిడి వేణు, బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్, సొల్లు అజయ్ వర్మ, ఎలక్షన్స్ సెల్ కన్వీనర్ బండ రమణారెడ్డి, బల్బీర్ సింగ్, దాసరి రమణారెడ్డి, మామిడి చైతన్య, పుప్పాల రాము తదితరులు పాల్గొన్నారు. ప్రతి ఏటా హిందువుల సంఘటన శక్తిని, స్వాభిమానాన్ని చాటేందుకు సాంప్రదాయంగా, వైభవంగా గత కొన్ని సంవత్సరాలుగా బండి సంజయ్ కరినగర్ లో హిందూ ఏక్తా యాత్రను చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ యాత్రను దిగ్విజయవంతం చేసేందుకు ఈసారి వివిధ కులాల, ప్రజా, అధ్యాత్మిక సంఘాల నాయకులు భాగస్వాములవుతున్నారు. అందులో భాగంగా బుధవారం రోజున నిర్వహించిన 'హిందూ ఏక్తా యాత్ర' పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి నగర పురోహితులు మంగళంపల్లి శ్రీనివాస శర్మ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దండు అంజయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, రెడ్డి సంఘం అధ్యక్షులు జగ్గారెడ్డి, కాపు సంఘం అధ్యక్షులు బొమ్మరాతి రామచంద్రం, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మెతుకు సత్యం, పోపా అధ్యక్షులు పోలు సత్యనారాయణ, వెలమ సంఘం అధ్యక్షులు జువ్వాడి వేణుగోపాలరావు, యాదవ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, ప్రసాద్, కురుమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐలయ్య , రాజు, వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ, వైశ్య సేవా కేంద్రం జిల్లా అధ్యక్షులు చిదుర సురేష్, ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జడిగే సాయి కృష్ణ, వాసవి సేవా కేంద్రం డైరెక్టర్ , ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కైలాస నవీన్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తౌడుపునూరి కరుణాకర్, మేదరి సంఘం పట్టణ అధ్యక్షులు రమేష్, మార్వాడి సమాజ్ ప్రతినిధి కమల్ ముందడ, సింధు సమాజ్ బాధ్యులు మోహన్ లాల్, గురుద్వారా కమిటీ అధ్యక్షులు సర్దుల్ సింగ్, నాయి బ్రాహ్మణ జిల్లా , పట్టణ అధ్యక్షులు నీలం మొండయ్య, కంది వెంకటేశ్వర్లు, నేతకాని సంఘం బాధ్యులు జాడి బాల్రెడ్డి, గాండ్ల సంఘం బాధ్యులు జక్కని సంపత్, మేర సంగం ప్రతినిధి పవన్, రజక సంఘం ప్రతినిధులు బాలయ్య %డ% కనకయ్య, బట్రాజు సంఘం జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రాజు తదితరులు పాల్గొని మే 22న జరిగే హిందూ ఏక్తా యాత్రను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేస్తామని పేర్కొన్నారు.

# అక్రమ గంజాయి రవాణా పై సంగారెడ్డి జిల్లా పోలీసుల ఉక్కు పాదం

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** సిసియస్, జహీరాబాద్ పోలీసుల సంయుక్త ఆపరేషన్ లో సుమారు 20 లక్షల విలువ గల, 80 కిలోల నిషేదిత ఎండు గంజాయి సీజ్ చేసినట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నమ్మదగిన సమాచారం మేరకు తేది: 29-04-2025 సాయంత్రం అందాజ 6:00 గంటల సమయంలో సిసియస్ టీం, చిరాగ్ పల్లి ఎస్ఐ కే. రాజేందర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి మాడ్గి టి-రోడ్డు వద్ద జాతీయ రహదారి-65 ప్రక్కన వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా హైదరాబాద్ వైపు నుండి కర్ణాటక వైపు అనుమానాస్పదంగా వస్తున్న ఒక టాటా ఇండిగో సియస్ కారు నెంబర్ %ూా 28 ణజు% 3257 గల దానిని ఆపి తనిఖీ చేయగా అట్టి కారు డిక్కిలో గోదుమ రంగు కవర్ చుట్టిన 40 ఎండుగంజాయి ప్యాకెట్స్ కనిపించినవి. కారు డ్రైవర్/నిందితుని వివరాలు: జి.తిరుమలేష్ తండ్రి నరసింహులు, వయసు: 25 సం.లు, కులం: ముదిరాజ్, వృత్తి: ట్రాక్టర్



డ్రైవర్, నివాసం గోవిందపూర్ గ్రామం, జహీరాబాద్ మండలం, సంగారెడ్డి జిల్లా. వివరాలలోనికి వెళితే: నిందితుని దూరపు బంధువైన బీదర్ నివాసుడు గుండప్ప చెప్పినట్లుగా రూపాయలు 50,000/-లకు ఆశపడిన నిందితుడు, టాటా ఇండిగో సియస్ కారు నెంబర్ AP28DE3257 లో 40-ఎండు గంజాయి పాకెట్లును తీసుకొని, బగ్దాల్ లో ఉన్న వినోద్ కు ఇవ్వడానికి వెల్లుతుండగా మార్గ మద్యలో అనగా చిరాగ్పల్లి గ్రామ శివారులో గల సహారా ధాబా వద్ద వాహనాల తనిఖీ చేస్తున్న చిరాగ్పల్లి పోలీసులు అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. అట్టి 40 ప్యాకెట్ల ఎండుగంజాయిని తూకం వేయగా 79.75 కిలోలు ఉన్నది దీని విలువ సుమారు 20 లక్షలు ఉంటుందని అన్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని 40-ఎండుగంజాయి ప్యాకెట్స్, నేరానికి వినియోగించిన కారు, ఒక సెల్ ఫోన్ సీజ్ చేయడం జరిగిందని, నిందితున్ని రిమాండుకు తరలించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై జిల్లా పోలీసు శాఖ ఉక్కు పాదం మోపడం జరుగుతుందని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలను సాగు, సరఫరా చేసిన సంగారెడ్డి జిల్లా S-Nab నెంబర్ 8712656777 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇట్టి గంజాయి అక్రమ రావాణ చేదనలో కీలకంగా వ్యవహరించిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అభినందించారు.


## తెలుగు సాహిత్యంలో ఒక విస్పోటనం శ్రీశ్రీ



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:** రామకృష్ణ చంద్రమౌళి మహాకవి శ్రీశ్రీ జయంతి పురస్కరించుకొని తెలుగు భాషా చైతన్య సమితి నల్లకుంటలో శ్రీధర్ ప్లాజా లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి విమర్శకులు రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ మహా ప్రస్థానం గ్రంథం ద్వారా శ్రీశ్రీ సామాన్య జన బహుజనలోకి చో చ్చుకొనిపోయారని ఆయన కవితలే కాదు సినీ గీతాలు,కథలు,నాటికలు గేయాలు డబ్బింగ్ సినిమాలకు మాటలు రాశారని ప్రాస కి శ్లేషకి పెట్టింది పేరు శ్రీ శ్రీ అంటూ తెలుగు సాహిత్యాన్ని శాసించిన కవిగా శ్రీశ్రీ అని ఆయన కొనియాడారు తెలుగు సాహిత్యంలో ఒక విస్పోటనం శ్రీశ్రీ అని తలలు పండిన సాహితీవేతలకు ఒక విస్మయం శ్రీశ్రీ అలాంటి మహాకవిని ఈరోజు శ్రీశ్రీ జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగాఉంది ఆయన కొనియాడారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షు వహించిన బడేసాబ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని శాసించిన కవి శ్రీశ్రీ ముఖ్యంగా శ్రీ శ్రీ ప్రజల పక్షాన నిలబడి కావ్యాలు రాసిన వ్యక్తి నేటి యువతరంలో పదండి ముందుకు పదండి తోసుకు పోదాం తోసుకుపోదామని ప్రజలను చైతన్య పరిచిన కవితలు ఎన్నో ఉన్నాయి శ్రీ శ్రీ కాలంలో నే కాకుండా నేడు కూడాశ్రీ శ్రీ లాగే రాస్తున్నాను అని అనుసరించిన కవులు రచయితలు ఎందరో ఉన్నారు వర్ధమాన కవులకు కలంబట్టి ధైర్యంగా రాయడానికి దోహదపడుతున్నాయని అంటే శ్రీ శ్రీ అంటే ఒక విప్లవం ఆయన మాట్లాడారు ఈ కార్యక్రమంలో నర్మద స్వాతి తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులకు మండల నాయకుల ఆశీర్వాదం

**కేసముద్రం వెలుతురు ఏప్రిల్ 30:** కేసముద్రం మున్సిపాలిటీ స్టేషన్ కి చెందిన RTA మెంబెర్ రావుల మురళీ అన్న రావుల రేఖ-రమేష్ ల కుమార్తె అను రక్షిత వివాహము హరిహర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో బుధవారం పెళ్లి కుమారుడు చందన్ కుమార్ తో జరగగా ఈ వివాహ మహెూత్సవ వేడుకకు కదిరి సురేందర్,రావుల శ్రీనాథ్ రెడ్డి,తౌనుపునూరి వెంకటేశ్వర్లు,సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ పందుల సంజీవ లు,హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని కోరుకున్నారు..



## ఇందిరమ్మ ఇండ్ల స్థలాలు పరిశీలిస్తున్న ఎంపీడీవో జగదీశ్వర్, అధికారులు



**వెలుతురు న్యూస్, అమ్రాబాద్ ఏప్రిల్ 30:**
అమ్రాబాద్ మండల పరిధిలోని వెంకటేశ్వర్ల బావి గ్రామంలో ఎంపీడీవో జగదీశ్వర్ ప్రభుత్వ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కు సంబంధించిన లబ్ధిదారుల స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు సంబంధించిన ఇండ్లు నిర్మించుటకోరకు విడతలుగా డబ్బులు మంజురవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రఘు, గ్రామస్తులు మద్దెల దివాకర్, దాసరి అంబనారాయణ, నార్మోళ్ల నిరంజన్, దాసరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రంలో బిసి కులగణ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెల్పడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
ఫలించిన బీసీల పోరాటం జాతి జనగణనలో సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ఇప్పటికైనా గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఎప్రిల్ 2 న ఢిల్లీలో చేసిన బీసీలు ధర్నా చేయడం, ఇందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి గారు పాల్గొనడం తో కేంద్రం దిగి వచ్చింది తెలంగాణ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరిగింది ఇప్పటికైన సామజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, తెలంగాణలో 42% బిసి రిజర్వేషన్లను కేంద్రం ఆమొందించాలి, దేశవ్యాప్తంగా కులగణన మొదలు పెట్టి, బీసీ రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం పెంచాలని కోరారు.

## గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు

- జాతీయ జనగణనలో సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
- బూడిద మల్లికార్జున్ యాదవ్ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు



**నల్లగొండ వెలుతురు ఏప్రిల్ 30:**
జాతి జనగణనలో సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం, ఇప్పటికైనా గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధన్యవాదాలు. దేశవ్యాప్తంగా కులగణన మొదలు పెట్టి, బీసీ రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం పెంచే వరకు దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేదిలేదు అని బూడిద మల్లికార్జున్ యాదవ్

## కేంద్రం కులగణన నిర్ణయంపై హర్షం

- ప్రధాని నరేంద్ర మోదికి ప్రత్యేక ధన్యవాధలు
- గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
దశాబ్దాల కుల సంఘాల బిసి సంఘాల ఉద్యమ పలితం సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ప్రదాని నరేంద్ర మోదికి గౌడ ఐక్య సమితి రాష్ట్ర కమిటీ పక్షాన కృతజ్ఞతలు ధన్యవాధలు తెలియాజేస్తున్నామని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ అన్నారు దకేంద్ర నిర్ణయం చారిత్రకమైనదని అన్నారు ఇది దశాబ్దాల కుల సంఘాల బిసి సంఘాల ఉద్యమ పలితమని అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన వల్ల దేశంలో బిసిల సమగ్ర ఆర్థిక సామజిక రాజకీయ విద్య ఉద్యోగ ఉపాధి సాంస్కృతిక పేదరిక సమచారం అందుబాటులోకి వస్తుందని దీని ద్వార భవిష్యత్ లో దేశంలో రాష్ట్రంలో కులాల సమగ్ర అబివృద్ధికి పునాధి పడుతుందని ఆయన అన్నారు. కులగణన సర్వేతో సామజిక రిజర్వేషన్ల అమలు ముందడుగని ఇది అసామానతలు లేని భారతదేశంగా ముందుకు పోవాడానికి దారి చూపే సర్వే గా దారి చూపుతుందని అంబాల నారాయణ గౌడ్ అన్నారు.

## తిలక్ నగర్ లో మున్నా హీరో షోరూం ప్రారంభం...

- ముఖ్యఅతిథిగా హాజరై ప్రారం భించిన మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు



**వెలుతురు, హైదరాబాద్ 30ఏప్రిల్:**
అంబర్ పేట నియో జకవర్గంలోని నల్లకుంట డివిజన్ తిలక్ నగర్ రోడ్డులో బుధవారం మున్నా హీరో షోరూం నూతనంగా ఏర్పాటు చేశారు. షోరూం ప్రారం భోత్సవ కార్యక్రమానికి మాజీ మం త్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై అంబర్ పేట ఎమ్మెల్యే కాలే రు వెంకటేష్ తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా హీరో కంపెనీ ప్రతినిధి ప్రమోద్, సురేష్ లు మాట్లా డుతూ...హీరో కంపెనీకి మార్కెట్లో ప్రత్యేకమైనటువంటి గుర్తింపు ఉం దని, కొనుగోలుదారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వాహనాలను అందిస్తామన్నారు. అదేవిధంగా అనేక రకరకాల ద్విచక్ర వాహనాల ను షోరూమ్ ద్వారా విని యోగదా రులకు అందుబాటులో ఉంటాయ ని చెప్పారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నామాపురం విద్యార్థులు 100% ఉత్తీర్ణత

### గట్టుప్పల మరియు మర్రిగూడ మండలాలలో మెజార్టీ ఉత్తీర్ణత సాధించారు.






**గట్టుప్పల్ వెలుతురు ఏప్రిల్ 30:**
నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలం మరియు మర్రిగూడ మండలలలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2025 ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నామాపురం మర్రిగూడ మండలం మరియు గట్టుపల్ మండలాలలో ఉత్తమమైన ఫలితాలను సాధించి అగ్రస్థానంలో నిలబడింది రెండు మండలాలలో అత్యధిక మార్కులు 543 మార్కులు అయితగోని కీర్తన సాధించింది, రెండవ స్థానంలో 508 కంచుకట్ల గౌతమి , మూడవ స్థానంలో అయితే రాజు రేణుక లు మార్కులు ముగ్గురు విద్యార్థులుసాధించడం జరిగింది .వీరు సాధించిన విజయానికి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు . గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రముఖులు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కంచుకట్ల సంపత్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం మా గ్రామానికి మా పాఠశాలకు ఉపాధ్యాయులకు పిల్లల తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చారని ఈ సందర్భంగా కొనియాడారు. డాక్టర్ కంచికట్ల సుభాష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలల హక్కుల ప్రజా ధ్వని తెలంగాణ రాష్ట్రం తరపున మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన నిరుపేద రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థినులు నాగపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు 100% రిజల్ట్ తేవడం ఈ గ్రామానికి వన్నెతెచ్చినట్టు అవుతుందని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వారి యొక్క ప్రతిభను మార్కుల ప్రభంజనంతో తెలియపరిచారు. గ్రామస్తులు అందరూ కలిసి పిల్లలకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వంగూరు సంజీవయ్య ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పురుషోత్తం రాజు, సునీత, లింగయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, రామకృష్ణ, ప్రదీప్ కుమార్ రెడ్డి, కోమల్ కుమార్ గార్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం వెంకటేశ్వర్లు, మారోజు వెంకటాచారి, భీమనపల్లి రాములు, జాజుల యాదయ్య, సుడిగా యాదయ్య, కంచుకట్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల బీసీ నేత జాజుల లింగంగౌడ్ హర్షం

- హర్షం వ్యక్తం చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద మిఠాయిల పంపిణీ
- ఫలించిన బీసీల పోరాటం



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 30:**
జనాభా లెక్కల తో పాటు కులగణన చేపట్టి భారతదేశంలో ఏ కులం వాళ్ళు ఎంతమంది ఉన్నారో అన్నింటిని త్వరలో ప్రకటిస్తామని బుధవారం రోజున ఢిల్లీలో ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేంద్ర కమిటీలో నిర్ణయం తీసుకున్నామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవు ప్రకటించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం వ్యక్తం చేస్తు ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా బీసీలు చేస్తున్న పోరాటం ఫలించిందని దీనికి కేంద్ర ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారూ. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనీ సుదీర్ఘకాలంగా బీసీ సంఘాల పోరాటం చేస్తున్నాయని ఏప్రిల్ రెండో తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో వేలాదిమంది బీసీలతో ధర్నా కార్యక్రమం నిర్వహించామని ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా వచ్చి మద్దతు తెలిపారని గుర్తు చేశారు ఎట్టకేలకు బీసీల న్యాయమైన డిమాండ్లలో ఒకటి నెరవేరిందని దీనితోపాటు బీసీల జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రంగాల్లో కూడా రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు ఈ యొక్క కులగణన ద్వారా ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందని దానిని బట్టి వారికి సంక్షేమ పథకాలు గాని రిజర్వేషన్లు గాని అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్ వలిగొండ నరసింహ అంసా ఓయూ అధ్యక్షుడు నామ సైదులు, బీసీ జేఏసీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, సయ్యద్ రజాక్ శివ అనిల్ గౌడ్ శంకర్ యాదవ్ అజిత్ వెంకటేష్ శ్రీనివాస్ వంశీ రవి తదితరులు పాల్గొన్నారు

## బిసి కులగణ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెల్పడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ



**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 30:**
మునుగోడు మండల కేంద్రంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికైనా గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ గారికి ధ న్య వా దా లు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని ఎప్రిల్ 2 న ఢిల్లీలో చేసిన బీసీలు ధర్నా చేయడం, ఇందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనడం తో కేంద్రం దిగి వచ్చింది తెలంగాణ, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరిగింది, ఇప్పటికైన సామజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, తెలంగాణలో 42% బిసి రిజర్వేషన్లను కేంద్రం ఆమొందించాలి దేశవ్యాప్తంగా కులగణన మొదలు పెట్టి, బీసీ రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం పెంచాలని కోరారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లెంల 100% ఉత్తీర్ణత






**చండూరు వెలుతురు ఏప్రిల్ 30:**
చండూరు మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లెంల లో పదవ తరగతిలో 2024-25 ఎస్ ఎస్ సి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించడంతో పాటు పాఠశాల విద్యార్థి కోరెక్క రీతిక 529 మార్కులతో మండలంలో గల ప్రథమ స్థానంలో నిలిచింది అలాగే పాఠశాలలో కురుపాటి యశ్వంత్ 499 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలవడం జరిగింది వీరు సాధించిన విజయానికి ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు గ్రామస్తులు వీరికి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా కోరెక్క రీతిక మాట్లాడుతూ నాకు మంచి మార్కులు రావడానికి కారణం మా ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు మా తల్లిదండ్రులు. మా పాఠశాల విద్యార్థులు అందరం కలిసి ప్రధానోపాధ్యాయురాలు మేడం గారి ఇంటికి ఉదయం మరియు సాయంత్రం స్టడీ అవర్స్ వెళ్తూ సబ్జెక్ట్ మెలకువలు నేర్చుకోవడం జరిగింది మేడం గారికి సెలవులు ఉన్నా వారు ఇంటికి వెళ్లకుండా మాకు తరగతులు తీసుకున్నారు మా పాఠశాలలో ఉపాధ్యాయులందరూ చాలా చక్కగా బోధన చేసేవారు ఉదయం మరియు సాయంత్రం తరగతులు కూడా తీసుకున్నారు ఏ ఒక్క పీరియడ్ కూడా వృధా చేయకుండా తరగతులు చెప్పారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సరస్వతి మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 30**
మండలం బోగారం గ్రామానికి చెందిన కానుక సత్తయ్య కుమార్తె వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని జేపీ గార్డెన్లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, ఎండి అమీర్, జిల్లా నాయకులు బదుల రమేష్, నాయకులు కోనూరు శ్రీనివాస్, మద్దెపూరి పద్మయ్య, కడారి మల్లేశం, కానుక గణేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ పాలనలో ప్రజల భూ సమస్యలు తీర్చడానికి తెచ్చిన భూభారతి చట్టం దేశంలోని అనేక రాష్ట్రాలకు చుక్కానిలా పనిచేస్తుంది

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**వనపర్తి వెలుతురు ఏప్రిల్ 30:**
ఇందిరమ్మ పాలనలో ప్రజల భూ సమస్యలు తీర్చడానికి తెచ్చిన భూభారతి చట్టం దేశంలోని అనేక రాష్ట్రాలకు చుక్కానిలా పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లాలో పర్యటించి పట్టణంలోని కళ్యాణసాయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టం - 2025 పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ...గత ప్రభుత్వం నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కలసి వారి స్వార్థం కోసం ధరణి చట్టాన్ని తీసుకువచ్చారు. కానీ నిబంధనలు పెట్టడం మరిచారు. లోపభూయిష్టమైన ధరణి చట్టం వల్ల రైతులు పడుతున్న సమస్యలు, ఇబ్బందులను గమనించి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి ఆనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ ను ఆదరిస్తే ధరణి చట్టాన్ని బంగాళా ఖాతంలో పడేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం దేశంలోని 18 రాష్ట్రాల్లో పర్యటించి అక్కడ ఉన్న భూ చట్టాలను అధ్యయనం చేసి వాటిలోని మంచి అంశాలను, రెవెన్యూ అధికారులు, న్యాయ కోవిదులు, రైతులతో చర్చించి ధరణిలో ఉన్న సమస్యలు అన్నింటికి పరిష్కారం చూపే భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి ఏప్రిల్ 14 న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి రోజున తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అంకితం చేయడం జరిగిందన్నారు. పాస్ పుస్తకంలో ఏదైనా తప్పులు జరిగితే సరిదిద్దుకునేందుకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదు. కానీ భూ భారతి చట్టంలో సవరించుకునే అవకాశం కల్పించారు. అధికారులు తప్పు చేస్తే తప్పు చేస్తే చేసిన తప్పును సరిదిద్దేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరుగుతూ మంగళ సూత్రాలు అమ్ముకొని రైతులు రోడ్డున పడ్డారు. అదే భూ భారతి చట్టంలో రూపాయి ఖర్చు లేకుండా తహసిల్దార్ తప్పు చేస్తే ఆర్డీఓ కు, ఆర్డీఓ తప్పు చేస్తే కలెక్టర్ అక్కడ కూడా న్యాయం జరగకుంటే సి.సి ఎల్. ఏ లేదా ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసుకునే అవకాశం భూ భారతి లో కల్పించడం జరిగింది. భూమి రిజిస్ట్రేషన్ చేయిస్తే ముందుగా సర్వే చేయించి భూమి పటాన్ని పాస్ పుస్తకంలో ముద్రించడం జరుగుతుంది. సర్వే చేయడానికి ప్రస్తుతం ఉన్న సర్వేయర్లను 1000 మందికి పెంచడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి మండలానికి 10 మంది సర్వేయర్ల చొప్పున ప్రైవేట్ సర్వేయర్లను శిక్షణ ఇచ్చి వారి సేవలు వినియోగించుకోవడం జరుగుతుంది. గ్రామ రెవెన్యూ అధికారులను త్వరలోనే ప్రతి గ్రామానికి నియమించుకోవడం జరుగుతోందన్నారు. భూ భారతి చట్టాన్ని రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంచుకొని వాటిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. త్వరలోనే ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని తీసుకొని అందులో రెవెన్యూ సదస్సులు నిర్వహించి అధికారులే ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తారని తెలిపారు. జూన్ 2 నుండి ఆగస్టు 15 వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తాము. భూ భారతి చట్టాన్ని చిత్త శుద్ధితో అమలు చేసి రైతులకు న్యాయం చేసి సమస్యలు పరిష్కరించి రైతులకు అండగా నిలవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా . జి. చిన్న రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం భూ భారతి చట్టం పై మాట్లాడారు. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, డి.సి.సి.బి. అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ కార్పొరేషన్ అధ్యక్షుడు ఒబెదుల్లా కొత్వాల్, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ భద్రతా సలహా బోర్డు ఏర్పాటు

- అలోక్ జోషి చైర్మన్‌గా నియామకం



**న్యూఢిల్లీ, ఏప్రిల్30( వెలుతురు):**
కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతా సలహా బోర్డును ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బోర్డు దేశ భద్రతా వ్యవహారాలపై సలహాలు, సిఫార్సులు అందించే ఉన్నత స్థాయి సంస్థగా పనిచేయనుంది. ఈ బోర్డుకు మాజీ రా చీఫ్ అలోక్ జోషిని ఛైర్మన్‌గా నియమించారు. జాతీయ భద్రతా విషయాల్లో అనుభవం ఉన్న అలోక్ జోషి నాయకత్వంలో ఈ బోర్డు దేశ భద్రతా వ్యూహాలను మరింత బలోపేతం చేయనుంది. ఈ బోర్డులో మొత్తం ఏడుగురు సభ్యులు ఉంటారు, వీరంతా తమ రంగాల్లో అనుభవజ్ఞులైన రిటైర్డ్ అధికారులు. సైనిక సేవల నుంచి రిటైరైన మాజీ వెస్టర్న్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, మాజీ సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మాంటీ- ఖన్నా ఈ బోర్డులో సభ్యులుగా నియమితులయ్యారు. వీరి సైనిక నైపుణ్యం, వ్యూహాత్మక దృష్టి బోర్డు నిర్ణయాలకు బలాన్ని చేకూర్చనుంది. అలాగే, ఇండియన్ పోలీస్ సర్వీస్ నుంచి రిటైరైన రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్ కూడా బోర్డు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు దేశీయ భద్రత, లా అండ్ ఆర్డర్ విషయాల్లో తమ అనుభవాన్ని అందించనున్నారు. ఇండియన్ ఫారిన్ సర్వీస్ నుంచి రి-టైరైన బీ వెంకటేష్ వర్మ కూడా ఈ బోర్డులో సభ్యుడిగా ఉంటారు. ఆయన అంతర్జాతీయ వ్యవహారాలపై నైపుణ్యం బోర్డుకు అదనపు సేవలను అందించనున్నారు. అలోక్ జోషి వంటి అనుభవజ్ఞులైన నేత ఛైర్మన్‌గా ఉండటం వల్ల ఈ బోర్డు నిర్ణయాలు బహుముఖ సభ్యుల నైపుణ్యం ఉన్న ఈ బోర్డు విభిన్న దృక్కోణాలతో సమస్యలను పరిశీలించే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. సైనిక, పోలీస్, విదేశాంగ వ్యవహారాల్లో అనుభవం ఉన్న ఈ సభ్యులు కలిసి దేశ భద్రతా విధానాలను రూపొందించడంలో, అమలు చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. ఈ బోర్డు ఏర్పాటు- ద్వారా కేంద్ర ప్రభుత్వం జాతీయ భద్రతపై తన నిబద్ధతను మరోసారి గుర్తు చేస్తుందని చెప్పవచ్చు. ఈ బోర్డు ఏర్పాటు దేశ భద్రతా వ్యవస్థలో ఒక కీలక నిర్ణయంగా చెప్పవచ్చు. ఎందుకంటే దేశం ఎదుర్కొంటు-న్న సవాళ్లు, అంతర్జాతీయ రాజకీయాలు, సైబర్ భద్రత, ఉగ్రవాద బెదిరింపులు వంటి అంశాలపై ఈ బోర్డు సమగ్ర విశ్లేషణలు, సలహాలు అందించనుంది.

## అనంతపురంలో ఘరానా మోసం

- సిఐని అంటూ కిరాణా షాపు యజమానికి బెదిరింపు
- సరుకులు తీసుకుని డబ్బులు ఇవ్వకుండా ఉడాయింపు


**అనంతపురం, ఏప్రిల్30( వెలుతురు):**
అనంతపురంలో కొత్తరకం మోసం వెలుగు చూసింది.. కారులో సీఐ సార్ ఉన్నారంటూ చెప్పి కిరాణా షాపులో దుండగులు సరుకులు ఎత్తుకెళ్లారు.. పోలీసునంటూ ఏకంగా కిరాణా దుకాణం యజమానిని బెదిరించాడు ఓ దొంగ. తాను టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐనంటూ.. తనకు సరుకులు ఇవ్వాలని కిరాణా దుకాణం యజమానిపై రెచ్చిపోయాడు. సుమారు రూ. 3 వేలు విలువ చేసే సరుకులను తీసుకొని డబ్బులు చెల్లించకుండా అక్కడ నుంచి ఊడయించాడు. ఈ సంఘటన అనంతపురం నగరంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు-చేసుకుంది. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలలో నమోదు అయ్యాయి. అనంతపురం నగరంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పాతూరులో రాత్రి 9 గంటల సమయంలో కిరాణా దుకాణానికి వచ్చిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తి తాను టూటౌన్ సీఐని అంటూ సరుకులు ఇవ్వాలని కిరాణా దుకాణం దారుడిని బెదిరించాడు. దుకాణదారుడు కళ్యాణ్ చేసేదేమీ లేక... ఏమి కావాలి సార్ అంటూ తాను అడిగిన సరుకులు అన్ని ఇచ్చేశాడు. సరుకులకు డబ్బులు ఇవ్వాలని కోరగా పోలీసులనే డబ్బులు అడుగుతావా ఇచ్చేది లేదు ఏమి చేసుకుంటావో చేసుకోపో... అంటూ సరుకులను మొత్తం కారులో తీసుకొని వెళ్ళిపోయాడు. దీనిని గమనించిన దుకాణదారుడు కారు నెంబరు తెలుసుకొని ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారించిన పోలీసులు కనగానపల్లి మండలానికి చెందిన లక్ష్మీనారాయణగా గుర్తించి పట్టుకొచ్చారు. ఇతనిపై కర్ణాటక ఇతర పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయినట్లు- విచారణలో తెలిసిందన్నారు. కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ రాజేంద్రనాథ్ తెలిపారు.

## చున్నీ మెడకు చుట్టుకుని యువతి దుర్మరణం

**అనకాపల్లి, ఏప్రిల్30( వెలుతురు):**
చున్నీ మెడకు చుట్టుకుని బిగుఉకు పోవడంతో యువతి మృతి చెందింది. భర్తకు ఉద్యోగం వచ్చిందన్న ఆనందం ఆవిరయ్యింది. వివరాల్లోకి వెళితే..భర్తకు ఉద్యోగం రావడంతో కొత్త జీవితం ప్రారంభించాలని కలలుగన్న యువతిని చున్నీ రూపంలో మృత్యువు కబళించింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కేసనకుర్రుకు చెందిన కళ్యాణపు రామదుర్గ (28)కు కోనసీమ జిల్లా పోలవరానికి చెందిన విన్నకోట మోహన్‌కృష్ణతో 9 నెలల క్రితం వివాహం జరిగింది. మోహన్‌కృష్ణకు అచ్యుతాపురం సెజ్‌లో ఉద్యోగం రావడంతో దంపతులు ఇక్కడకు సమీపంలోనే ఇల్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. సోమవారం రామదుర్గకు చెవి నొప్పిగా ఉండటంతో రాత్రి 7 గంటలకు భర్త ఆమెను ఆసుపత్రికి బయలుదేరారు. వారి బైక్ హరిపాలెం వచ్చిన సమయంలో రామదుర్గ వేసుకున్న చున్నీ బైక్ వెనుకచక్రంలో పడి మెడను చుట్టేసింది. స్థానికులు గమనించేటప్పటికే ఆమె కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. వారు వెంటనే చున్నీని కత్తిరించి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పెళ్లయిన 9 నెలలకే నూరేళ్లు నిండాయా అంటూ తల్లిదండ్రులు రోదించిన తీరు చూపరులను కన్నీరుపెట్టించింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సింగిల్ బెంచ్ ఉత్తర్వులు రద్దుచేయం

- టిజిపిఎస్సీ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ



**హైదరాబాద్, ఏప్రిల్30( వెలుతురు):**
తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. గ్రూప్ 1 వ్యవహారంపై టీజీపీఎస్సీ అప్పీల్‌పై హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులును రద్దు చేయాలంటూ టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు సీజే ధర్మాసనం నిరాకరించింది. సింగిల్ బెంచ్‌లో విచారణ దృష్ట్యా జోక్యం చేసుకోలేమని సీజే ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణను గురువారానికి వాయిదా వేసింది. గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ఇటీ-వల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు మాత్రం అవకాశం కల్పించింది. అయితే, ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ సీజే ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది.

# అప్పన్న సన్నిధిలో అపశృతి

కురియడంతో గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ నిర్మించారు. అక్కడ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ. 3 వందల టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు- సమాచారం. క్షతగాత్రుల తరలింపుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగు తున్నాయి. వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు. వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరపున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిళ్లా ఉమామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు. మృతుల వివరాలు..ఇలావున్నాయి. పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా, ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం, కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పు గోదావరి జిల్లా, గుజ్జరి మహాలక్ష్మి (65), హెబీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పిళ్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం, పిళ్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం.

### సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి


సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడి పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడినట్లు చెప్పారు. గాయపడిన వారికి చికిత్స అందించాలని ఆదేశించామన్నారు. సహాయకచర్యలపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కేజీహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మరోవైపు సింహాచలం ఘటన పై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ. 25లక్షలు, గాయపడిన వారికి రూ. 3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. సింహాచలం ఘటనపై ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి డీజీపీ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన తీరు, బాధితులకు అందుతున్న సాయంపై అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ-లో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ వెంకటేశ్వరరావును సభ్యులుగా చేర్చారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక అందజేయాలని కమిటీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### సింహాచలం ఘటనపై పవన్ తదితరుల విచారం

సింహాచలంలో గోడ కూలిన ఘటనలో ఏడుగురు భక్తులు మృతిచెందినట్లు- తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. చందనోత్సవ సమయాన ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో జనసేన పార్టీ పోస్ట్ చేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. విశాఖపట్నం జిల్లా అధికారుల నుంచి ఈ ఘటన వివరాలు తెలుసుకున్నాను. భారీ వర్షాల మూలంగా గోడ కూలిందని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించానని పవన్ పేర్కొన్నారు. సింహాచలం ఆలయం వద్ద జరిగిన దుర్ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి నారా లోకేశ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటు-ంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని వివరించారు. సింహాచలం దుర్ఘటనపై భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్యూలైన్‌లో ఉన్న ఏడుగురు మృతిచెందడం బాధాకరమన్నారు. చందనోత్సవ సమయాన ఘటన జరగడం దురదృష్టకరమంటూ.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సింహాచలం ప్రమాదంపై స్పీకర్ అయ్యన్న పాత్రుడు, మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి, ఆనం రామనారాయణరెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి, నారాయణ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణ

- పలు కీలక నిర్ణయాలు తీసుకున్న పోలీస్ శాఖ
- రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌ల ఏర్పాటు
- పలు పోలీస్ స్టేషన్ల పేర్లు మార్పు
- వివరాలు వెల్లడించిన సిపి సివి ఆనంద్




**హైదరాబాద్,ఏప్రిల్30( వెలుతురు):**
హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణలో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త నిర్ణయాలు, వాటి వివరాలను నగర పోలీస్ కమిషన్ సివి ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ ను 35 సంవత్సరాల తర్వాత పోలీసు పునః వ్యవస్థీకరణ చేయడానికి ఉత్తర్వులు చేసారు. ఈ క్రమంలో పలువురు సిఐలను భారీగా బదిలీ చేశారు. కొత్త ఉత్తర్వుల ప్రకారం రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌లు (సౌత్ ఈస్ట్,సౌత్ వెస్ట్), 11 కొత్త లా అండ్ ఆర్డర్ డివిజన్‌లు, ఒకటి అదనపు ట్రాఫిక్ జోన్ (ట్రాఫిక్ 3), మరో 11 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 71), 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 31) ఏర్పాటు చేసినట్లు- తెలిపారు. అలాగే నగరంలో ఉన్న 7 జోన్‌లకు 7 మహిళా పోలీస్ స్టేషన్‌లతో మహిళా భద్రతా విభాగం, ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్, ఐటీ-వింగ్, నార్కోటిక్స్ వింగ్ ఏర్పాటు చేసారు. ఈ మార్పుల కోసం అదనంగా 1200 మంది సిబ్బందిని మంజూరు చేసారు. గత 2 సంవత్సరాలుగా, పోలీసు స్టేషన్ హద్దులపై అలాగే కొత్త పోలీస్ స్టేషన్‌లకు వెళ్లడంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రజల నుండి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. ట్రాఫిక్ పోలీసులకు, లా అండ్ ఆర్డర్ పోలీసులకు కొన్ని ప్రాంతాలలో అధికార పరిధిపై గందరగోళం ఉండటం, సైబర్ క్రైమ్ వింగ్‌ను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని చర్చించి నివేదించడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మొత్తం హైదారాబాదు సిటీ పోలీసుకు మంజూరైన 17,020 మంది సిబ్బందిని అంతర్గత సర్దుబాటు, పునః కేటాయింపులు మార్పులతో ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మార్పుల వలన రాబోయే పదేళ్ల వరకు హైదరాబాద్ నగర పోలీసులు బాగా పనిచేయటానికి అనుకూలంగా ఉంటుందని సిపి తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో 72వ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌గా టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసారు. ఇంతకు ముందు ఉన్న ఫిల్మ్‌నగర్ పిఎస్, మెహదీపట్నం పిఎస్ , గోల్కొండ పిఎస్ పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలను ఇప్పుడు కొత్తగా ఏర్పాటు- చేసిన టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. స్థానిక ప్రజలు తొందరగా గుర్తు పట్టడానికి వారికి అనువుగా ఒకటి లా అండ్ ఆర్డర్ డివిజన్ పేరు, మూడు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లకు స్థానికంగా ప్రసిద్ధి చెందిన అలాగే స్థానిక సూచనలను ప్రతిబింబించేలా పేర్లు మార్చారు. గోల్కొండ డివిజన్‌ను ఇప్పుడు టోలిచౌకి డివిజన్ గాను, సెక్రటేరియట్ పిఎస్‌ను లేక్ పిఎస్‌గా ను, హుమాయున్ నగర్ పిఎస్‌ను మెహదీపట్నం పిఎస్ గాను, షాహినాయత్ గంజ్ పిఎస్‌ను గోషామహల్ పిఎస్‌గా పేరు మార్చారు. లా అండ్ ఆర్డర్ డివిజన్ల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల హద్దులు ఉండాలని ప్రస్తుతము ఉన్న మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తీసేశారు. ఆగాగే ప్రస్తుతం ఉన్న లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ల పరిధి ప్రకారం వాటికి సంబంధించిన ఏరియాల్లో పనిచేయడానికి ట్రాఫిక్ నాంపల్లి పీఎస్, ట్రాఫిక్ అంబర్‌పేట్ పీఎస్, ట్రాఫిక్ లంగర్ హౌస్ పీఎస్, ట్రాఫిక్ బహదూర్‌పుర పీఎస్, ట్రాఫిక్ నల్లకుంట పీఎస్‌ల పేర్లు మార్చి ట్రాఫిక్ గాంధీ నగర్ పీఎస్, ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ-పీఎస్, ట్రాఫిక్ కుల్సుంపుర పీఎస్, ట్రాఫిక్ ఛత్రినాకా పీఎస్, ట్రాఫిక్ సైదాబాద్ పీఎస్ లుగా పేర్లు మార్చారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏర్పాటు చేసారు. ఇందుకోసం ఒక ఇన్స్పెక్టర్, 8 సిబ్బంది ఏర్పాటు- చేయగా.. జువెనైల్ బ్యూరో యూనిట్ కు - ఒక ఇన్స్పెక్టర్ తో 7 మంది సిబ్బంది ఉంటారు అని తెలిపారు. అలాగే ప్రతి లా అండ్ ఆర్డర్ జోన్‌లో ఒక సైబర్ క్రైమ్ సెల్‌లను ఏర్పాటు- చేసారు. ప్రస్తుత, భవిష్యత్ పోలీసింగ్ అవసరాలకు తగిన విధంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు మంజూరైన సిబ్బంది సంఖ్యతో బలోపేతం చేశారు. పునర్వ్యవస్థీకరణలో జరిగిన మార్పులు అధికార పరిధి పటాలు, సంప్రదింపు, పోలీసు స్టేషన్ వివరాలు, పోలీస్ స్టేషన్ స్థానాలు త్వరలో హైదరాబాద్ సిటీ- పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడతాయని ఆనంద్ తెలిపారు.

# డిగ్రీలు వస్తున్నా...స్కిల్స్ ఉండడం లేదు

- అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం
- న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్30( వెలుతురు):**
ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుదవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీ÷-న్ ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు- చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందన మాట్లాడుతూ స్కిల్ -ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళ్ళు న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# బంకర్‌లో దాక్కున్న ఉగ్రవాది హాఫీద్ సయీద్

● భారీగా భద్రత కల్పించిన పాక్ ప్రభుత్వం



ఇస్లామాబాద్,ఏప్రిల్30( వెలుతురు) :
భారత మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, లష్కరే తోయిబా చీఫ్, ముంబై దాడుల సూత్రధారి హాఫీజ్ సయీద్‌కి పాకస్తాన్ భారీ ఎత్తున భద్రత కల్పిస్తోంది. తన ఇంట్లోనే ఉన్న బంకర్లో అతను దాక్కున్నాడు. అతనికి ప్రభుత్వం కూడా భారీగా భద్రత కల్పించింది. పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది లష్కరే ప్రాక్సీ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాదులే అని తేలింది. . పహల్గామ్ దాడి తర్వాత భారత టార్గెట్‌లో ఖచ్చితంగా హాఫీజ్ సయీద్ ఉన్నాడని తెలిసి పాకిస్తాన్ ప్రభుత్వం, ఐఎస్ఐ అతడికి హై లెవల్ సెక్యూరిటీని కల్పించినట్లు– తెలుస్తోంది. పాకిస్తాన్ పంజాబ్ రాజధాని లాహోర్‌లోని జన సాంద్రత ఎక్కువగా ఉండే ఒక ఏరియాలో హాఫీజ్ సయీద్ నివసిస్తున్నాడు. సాధారణంగా, ఉగ్రవాదులు మారుమూల ప్రాంతాల్లో ఉంటారు. అయితే, హాఫీజ్ సయీద్ మాత్రం బిజీ ఏరియాలో నివసిస్తున్నాడు. అతడి నివాసంలో మసీదు, మదర్సా ఉన్నాయి. అతడి కోసం ఒక ప్రైవేట్ పార్కు కూడా ఉన్నట్లు– నిఘా వర్గాలు గుర్తించాయి. పాకిస్తాన్ ప్రభుత్వ భద్రతలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అత్యంత విలాసవంతమైన జీవితం గడుపుతున్నాడు. హాఫీస్ సయీద్ ఉంటున్న భవనం కింద బంకర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు హాఫీజ్ సయీద్ జైలు ఉన్నాడని పాకిస్తాన్ బుకాయిస్తూ వస్తోంది. కానీ, అతను మాత్రం దర్జాగా అతడి నివాసం నుంచే ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. గత నెలలో, హాఫీజ్ సయీద్ సన్నిహితుడు అబూ ఖతల్ హత్య తర్వాత పాకిస్తాన్ హాఫీజ్ సయీద్‌కి భద్రతను కట్టు–దిట్టం చేసింది. పహల్గామ్ దాడి నేపథ్యంలో ఈ భద్రతను మరింత పెంచినట్లు– తెలుస్తోంది. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ అతడి నివాసాన్నే సబ్ జైలుగా మార్చింది. సయీద్ బాహ్య ప్రాంతాలకు వెళ్లకుండా ఐఎస్ఐ అతడిని నిరోధిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి.

## క్షతగాత్రులకు మంత్రి అనిత పరామర్శ

● మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్



విశాఖపట్టణం,ఏప్రిల్30( వెలుతురు) :
సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనతో పలు కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఇక కేజీహెచ్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాలను హోంమంత్రి అనిత పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.కోటి పరిహారం ప్రకటించాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. బాధిత కుటు–ంబాలు రూ.కోటి నష్టపరిహారం అడుగుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మృతుల కుటు–ంబాలకు న్యాయం జరిగేలా జిల్లాల్లోని ఎమ్మెల్యేలమంతా బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం.. కుటు–ంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిందని తెలిపారు. అంతేకాకుండా పిల్లల్ని ప్రభుత్వపరంగా చదవిస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబాలకు అప్పగిస్తామని తెలిపారు. గోడ కూలిన ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ– వేసిందని.. 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలతో పాటు– క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అనిత హెచ్చరించారు.

## అందాల పోటీలను అంతా వ్యతిరేకించాలి


● స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దన్న నారాయణ



తిరుపతి,ఏప్రిల్30( వెలుతురు) :
హైదరాబాద్‌లో అందాల పోటీలతో స్త్రీలను అవమానించరాదని, ఈ పోటీలను అందరూ వ్యతిరేకించాలని.. సీపీఐ కార్యదర్శి నారాయణ అన్నారు. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని అన్నారు. తిరుపతి జిల్లా గూడూరులో మేనకోడలకు చెందిన కావేరి ఫుడ్ ప్రొడెక్ట్ షాపును నారాయణ ప్రారంభించి మాట్లాడారు. తన మేనకోడలు పావని అందాల పోటీలో పాల్గొంటే ఫస్ట్ వస్తుందని ఛలోక్తులు విసిరారు. కానీ అలా చేయడం తప్పని.. పవిత్రమైన స్త్రీ జన్మను అపవిత్రం చేయొద్దని కోరారు. కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అందాల పోటీ–లు నిర్వహించడం అత్యంత బాధాకరం అన్నారు. ఈ పోటీ–లను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తన మేనకోడలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాన్ని వదిలి పది మందికి సేవ చేయాలన్న సంకల్పంతో స్వయం ఉపాధిని ఎంచుకుందని గుర్తుచేశారు. పది మందికి జీవనాధారం కల్పించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అందాల పోటీ– అంటే ఏంటి? స్త్రీ జాతిని నడిరోడ్డులో పెట్టి వేలం వేయడం కాదా? ఇది పద్ధతి కాదు.. స్వయం శక్తితో బతికేందుకు స్త్రీలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు. అందాల పోటీ–లు నిర్వహించే రేవంత్‌రెడ్డికి బుద్ధిలేదన్నారు. రూ.25కోట్లు– ఖర్చు పెడుతున్నట్లు చెప్పుకోవడం అత్యంత పవిత్రమైన స్త్రీ జాతిని అవమానించడమేనన్నారు.

# దేశం గర్వించేలా అమరావతి నిర్మాణం

● అత్యుత్తమ రాజధానిగా నిలిచేలా అమరావతి
● మోడీ కార్యక్రమానికి భారీగా తరలిరావాలి
● పార్టీ శ్రేణులతో టెలి కాన్ఫరెన్స్‌లో బాబు




అమరావతి,ఏప్రిల్30( వెలుతురు):
రాష్ట్ర ప్రజలు గర్వంగా చెప్పుకొనేలా, దేశం గర్వించేలా రాజధాని అమరావతిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం కానుందని అన్నారు. ప్రధాని మోడీ సమక్షంలో 2న జరిగే అమరావతి పనుల పునఃప్రారంభానికి పెద్ద సంఖ్యలో తరలిరావాని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్‌స్థాయి నేతలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలతో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మే 2న అమరావతి పనుల పునః ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. రూ.49,040 కోట్ల పనులకు ఆయన శంకుస్థాపనలు చేస్తారు. వీటితో పాటు– వర్చువల్ విధానం ద్వారా రాష్ట్రంలో డీఆర్‌డీవో, డీపీఐఐటీ, నాయ్, రైల్వే ప్రాజెక్టులకు మరో రూ.57,962 కోట్ల మేర శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయి. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ప్రజలు, యువత ఆకాంక్షలు నెరవేర్చేలా రాజధాని నిర్మాణం ఉంటుందని అన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చన్నారు.. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. వచ్చే మూడేళ్లలో అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం అని చంద్రబాబు అన్నారు. గత పాలకులు మూడు రాజధానుల ముసుగులో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించింది. ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా.. పది నెలల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతుల్యం పాటిస్తూ ముందుకు సాగుతాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. అభివృద్ధి అమరావతికే పరిమితం కాదు.. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి జరుగుతుంది. విశాఖలో టీసీఎస్ రాకతో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్జీ కంపెనీ రూ.5వేల కోట్లు– పెట్టబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని కూడా చంద్రబాబు నేతలకు తెలిపారు. సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం పట్ల సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనా స్థలానికి వెళ్దామనుకుంటే.. భక్తుల దర్శనాలకు అంతరాయం ఏర్పడు తుందనే అమరావతి నుంచి సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలన్నీ రద్దు చేసుకొని కేవలం ఈ ఘటనకు సంబంధించిన అంశాలను పర్యవేక్షిస్తున్నట్లు చంద్రబాబు నేతలతో అన్నారు. అలాగే, క్యాడర్‌ని నిర్లక్ష్యం చేయొద్దని పార్టీ నేతలకు సూచించారు. ప్రభుత్వానికి సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా మూడు పార్టీల నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. వచ్చే నెలలోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభించనున్నట్లు– సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కష్టపడే కార్యకర్తలను గుర్తించేందుకు నామినే–టెడ్ పదవులు భర్తీ చేసుకున్నామన్నారు. మహానాడు కడపలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఏ ఎన్నిక జరిగినా ఎన్డీయే గెలవాలని నేతలకు సూచించారు. సాక్షి మీడియాలో వస్తోన్న కథనాలపై సీఎం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైకాపా నేతలు చేసేవన్నీ తప్పులేనని.. ఆ పార్టీ చేసినన్ని తప్పులు మరెవరూ చేయలేదని మండిపడ్డారు. ఆ పత్రికలో ప్రచారం చేసినవన్నీ అసత్యాలేనని అసహనం వ్యక్తం చేశారు.య ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేయడంలో పార్టీ క్యాడర్ కృషి చేయాలన్నారు.

# మూడు రాష్ట్రాల్లో ప్రధాని రెండ్రోజుల పర్యటన

● ముంబై, కేరళ, ఎపిల్లో బిజీబిజీగా కార్యక్రమాలు
● ఎపిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

న్యూఢిల్లీ,ఏప్రిల్30( వెలుతురు):
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల్లో మూడు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారైంది. మే 1,2 తేదీల్లో మహారాష్ట్ర, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రధాని పర్యటించనున్నారు. ముంబైలో వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను పీఎం ప్రారంభిస్తారు. దాదాపు 25 దేశాలకు చెందిన మంత్రుల భాగస్వామ్యంతో గ్లోబల్ మీడియా డైలాగ్ సదస్సు జరుగనుంది. అలాగే కేరళలోని విజింజం అంతర్జాతీయ డీప్ వాటర్ మల్టీపర్పస్ ఓడరేవును ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. ఇది భారతదేశపు మొట్టమొదటి పూర్తిస్థాయి కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమరావతిలో 58,000 కోట్ల రూపాయల విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు మోడీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఏపీ బహుళ రోడ్డు , రైలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి.. అక్కడ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. మే 2న ఏపీలో పర్యటించనున్న ప్రధాని మోదీ.. రాజధాని అమరావతిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైకోర్ట్, సెక్రటేరియట్, అసెంబ్లీ భవనాలతో పాటు– న్యాయమూర్తుల నివాస సముదాయాలకు పీఎం శంకుస్థాపన చేస్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారుల గృహ సముదాయం నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. రాజధాని ప్రాజెక్టులతో పాటు పెద్ద ఎత్తున కేంద్ర ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు మోదీ. డీఆర్‌డీవో, డీపీఐఐటీ–, ఎన్‌హెచ్ఐ, రైల్వేస్‌కు సంబంధించి రూ.57,962 కోట్ల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నాగాయలంకలో దాదాపు రూ.1,500 కోట్లతో నిర్మించే మిసైల్ టెస్ట్ రేంజ్ కు ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన వైజాగ్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్మించే యూనిటీ–మాల్‌కు శంకుస్థాపన రూ.293 కోట్లతో గుంతకల్ వెస్ట్ నుంచి మల్లప్ప గేట్ వరకు చేపట్టిన రైల్వే ప్రాజక్టుకు శంకుస్థాపన చేస్తారు. ఇవి కాకుండా... రూ. 3176 కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులకు కూడా అమరావతి వేదికగా వర్చ్యువల్ పద్ధతిలో శంకుస్థాపనలు చేస్తారు. అలాగే రూ.3680 కోట్ల విలువైన పలు నేషనల్ హైవే పనులను ప్రారంభించనున్నారు. రూ.254 కోట్లతో పూర్తి చేసిన ఖాజీపేట - విజయవాడ 3వ లైన్, గుంటూరు గుంతకల్ డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన బుగ్గనపల్లి, కేయూఎఫ్ పాణ్యం లైన్‌లను ప్రధాని ప్రారంభించనున్నారు. మొత్తం రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను ప్రధాని మోదీ చేయనున్నారు. ఎపి పర్యటనకు సంబంధించి భారీగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని రాకకోసం అమరావతి ముస్తాబు అవుతోంది.



# అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

● మే2న మోడీ పర్యటకు భారీగా ఏర్పాట్లు
● మరోమారు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



అమరావతి,ఏప్రిల్ 30( వెలుతురు):
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న అమరావతి పునర్నిర్మాణ పనులకు పీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు భారీగా ఏర్పట్లు చేశారు. రోడ్ షోతో పాటు– బహిరంగ సభలో మోదీ పాల్గొననున్నారు. ఈ సందర్భంగా సచివాలయం వెనుక ఏర్పాటు– చేసిన ప్రధాని బహిరంగ సభ వేదిక వద్ద ఏర్పాట్లను బుధవారం పురపాలక శాఖ మంత్రి నారాయణ, అధికారులు పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రధాని పర్యటన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయన్నారు. ఈ సాయంత్రానికి మొత్తం ఏర్పాట్లు– పూర్తవుతాయని తెలిపారు. రవాణా, పార్కింగ్ ఎంతో కీలకమని చెప్పుకొచ్చారు. వర్షం వస్తే పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం చూడాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు– తెలిపారు. దీనిపై పోలీస్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. 3000 బస్సులు, 1000 కార్లకు పార్కింగ్ ఏర్పాట్లు– ముందుగా చేశారన్నారు. ఈ సభకు 5 లక్షల పైగా జనాభా వచ్చే అవకాశం ఉండటంతో పార్కింగ్‌కు మరిన్ని ప్రాంతాలు ఏర్పాటు– చేస్తున్నారని తెలిపారు. 6500 – 7000 బస్సులు, 3000 కార్లకు పార్కింగ్ ఏర్పాటు– చేస్తున్నట్లు– తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటన సందర్భంగా నోడల్ అఫీసర్ వీర పాండ్యన్ ఏబీఎన్‌తో మాట్లాడుతూ.. ఇతర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అన్ని ఏర్పాట్లు– చేస్తున్నామన్నారు. ఆహారం..మంచినీరు అన్ని బస్సుల్లో అందిస్తామని తెలిపారు. సభా ప్రాంగణం లోకి వాటర్ బాటిల్ అనుమతించరని.. కేవలం సెల్ ఫోన్ ఒక్కటే అనుమతిస్తారని చెప్పారు. సభ జరిగే ప్రాంతంలో మంచి నీరు అందిస్తారని.. బాటిళ్లు తీసుకు రాకూడదని తెలిపారు. పార్కింగ్‌కు సంబంధించి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయని వీర పాండ్యన్ వెల్లడించారు. కాగా.. ప్రధాని మోదీ అమరావతి సభకు వచ్చేవారి కోసం ఇప్పటికే అధికారులు రూట్ మ్యాప్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. సభకు చేరుకునేందుకు ఆరు మార్గాలను ఏర్పాటు– చేశారు. ఉమ్మడి కృష్ణా–గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాల నుంచి సభకు వచ్చేవారి కోసం 2400 బస్సుల ఏర్పాటు– చేశారు. ఆరు చోట్ల ప్రత్యేక పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి కరకట్ట మీదగా సభా ప్రాంగణం వరకు వీఐపీ మార్గం కల్పించారు.వెస్ట్ బైపాస్ నుంచి కూడా సభా స్థలికి చేరుకునే విధంగా ఏర్పాట్లు– చేశారు. సభకు హాజరయ్యే వారికి, వీఐపీల కోసం వేరువేరుగా పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

## ఎల్‌వోసి వద్ద వరుసగా పాక్ కవ్వింపులు

● ధీటుగా జవాబు ఇస్తున్న భారత్ సైన్యం

శ్రీనగర్,ఏప్రిల్30( వెలుతురు):
జమ్మూకశ్మీర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎల్‌వోసీ వెంబడి పాక్ సైన్యం కాల్పులకు తెగబడుతున్నది. దీంతో అప్రమత్తమైన భారత సైన్యం పాక్‌కు ధీటుగా బదులిస్తున్నారు. ఈ నెల మంగళ–బుధ వారాల్లో నౌషేరా, సుందర్‌బానీ, అఖ్నూర్ సెక్టార్లలో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ ఆర్మీ రెచ్చగొట్టేలా కాల్పులు జరిపాయి. భారత ఆర్మీ సైనికులు వేగంగా స్పందించి ధీటు–గా బదులిచ్చిందని సైన్యం పేర్కొంది. భారత్ – పాకిస్తాన్ మధ్య జమ్మూకశ్మీర్ ప్రాంతంలోని సరిహద్దును వేరు చేసే సైనిక నియంత్రణ రేఖ లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పాక్ వరుసగా కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది ఆరోసారి. ఈ నెల ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు 26మంది పర్యాటకులపై కాల్పులు జరిపి అత్యంత కిరాతకంగా చంపారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఎలోవోసీ వెంబడి పాక్ సైన్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉన్నది. ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ భయాందోళనకు గురవుతున్నారు. ప్రతిరోజూ ఆ దేశానికి చెందిన మంత్రులు భారత్‌తో పాటు– దాడుల గురించే మాట్లాడుతూ వస్తున్నారు. ఈక్రమంలో ఆ దేశ సైన్యం సైతం సరిహద్దుల వెంట నిరంతరం కాల్పులు విరమణను ఉల్లంఘిస్తూ వస్తున్నది. ఈ క్రమంలోనే వరుసగా ఆరవ రోజు కాల్పులు జరుపుతూ వచ్చింది.

# జైలర్-2లో రజనీతో బాలయ్య

## కోలీవుడ్‌లో తాజా చర్చ

జనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.




# రజనీ సార్ ..సలహాలు పాటిస్తున్నా

## విక్టరీ వెంకటేశ్ ఆసక్తికర వ్యాఖ్య



విక్టరీ వెంకటేశ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. మొన్ననే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి హిట్ కొట్టాడు. దాని తర్వాత త్రివిక్రమ్ తో సినిమా చేస్తారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నేను మొదటి నుంచి ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తాను. తమిళ స్టార్ హీరో రజినీకాంత్ కూడా ఇలాగే ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తుంటారు. నేను సినిమాల్లోకి వచ్చిన మొదట్లో రజినీకాంత్ తో ఎక్కువగా మాట్లాడేవాడిని. ఆయన మా నాన్న గారితో కూడా సినిమాలు చేశారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఆయన నాకు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ టైమ్ లో మన పోస్టర్లు కట్టారా.. కటౌట్లు- పెట్టారా అనేవి ఆలోచించొద్దు. మన ముఖం పోస్టర్లలో సరిగ్గా కనిపిస్తుందా అనేది కూడా పట్టించుకోవద్దు. మంచి సినిమాలు చేయు. అవే నిన్ను జనాల్లోకి తీసుకెళ్తాయని చెప్పారు. అందుకే నేను అప్పటి నుంచి పబ్లిసిటీ- గురించి పెద్దగా పట్టించుకోను. ఈ పోస్టర్లు, కటౌట్ల జోలికి వెళ్లను. కేవలం మంచి సినిమాలు చేయాలని మాత్రమే ఆలోచిస్తుంటాను. అదే నన్ను సక్సెస్ చేసిందని అనుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చారు వెంకటేశ్. ఆయన చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా

## శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత

నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం -ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. అయితే నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసు కోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నట్లు చెప్పారు.



# భారీ బడ్జెట్ చిత్రాలతో లాభం లేదు

## గతానుభవాలతో అడుగేస్తున్న మోహన్ లాల్




భారీ బడ్జెట్ అండ్ ప్రయోగాత్మక చిత్రాలు చేసి దెబ్బతిన్నాడు మోహన్ లాల్. మాల్కోటై వాలిబన్, దర్శకత్వం వహించిన బర్రోజ్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలయ్యాయి. బర్రోజ్ ఒక్కటే వంద కోట్లకు పైగా నష్టాన్ని తెచ్చిపెట్టింది. రూ. 150 కోట్ల పెట్టి బొమ్మ తీస్తే రూ. 20 కోట్లను కూడా రాబట్టుకోలేకపోయింది. ఈ రెండు ఫ్లాపులతో కాస్తంత తడబడిన మాలీవుడ్ స్టార్ హీరోను మళ్లీ ట్రాక్ ఎక్కించింది లూసిఫర్ 2 ఎంపురన్.మార్చి 27న రిలీజైన ఎంపురన్ ఓవరాల్‌గా రూ. 260 కోట్లకు పైగా కలెక్ట్ చేసి మాలీవుడ్ చరిత్రలోనే హయ్యెస్ట్ గ్రాసర్ గా సరికొత్త రికార్డును సృష్టించింది. ఇప్పుడు లేటెస్ట్‌గా నెల రోజుల గ్యాప్‌లోనే వచ్చిన తుడరుమ్ కూడా హిట్ కొట్టేసింది. 15 ఏళ్ల తర్వాత లాలట్టన్‌తో జోడీ కట్టింది సీనియర్ బ్యూటీ- శోభన. దృశ్యం తరహాలోనే ఇది కూడా ఫ్యామిలీ అండ్ రివేంజ్ డ్రామాగా తీసుకువచ్చాడు డైరెక్టర్ తరుణ్ మూర్తి. ఏప్రిల్ 25న రిలీజైన తుడరుమ్ దూసుకెళుతోంది. ఇప్పుడు వంద కోట్ల క్లబ్‌లోకి జాయిన్ అవుతోంది.

ఎంపురన్, తుడరుమ్ హిట్లతో మాల్కో-టై వాలిబన్, బర్రోజ్ లెక్కలు సరిచేసినట్లయ్యింది మోహన్ లాల్. ప్రయోగాల కంటే సింపుల్ ఫ్యామిలీ మ్యాన్ గెటప్‌లోనే కోట్లు కొల్లగొడుతున్నాడు. అందులోనూ తక్కువ బడ్జెట్ చిత్రాలే కాసుల వర్షం కురిపిస్తున్నాయి. లూసిఫర్ 2 సుమారు రూ. 150 కోట్లు ఖర్చుపెట్టగా తెచ్చింది రూ. 260 కోట్లే. కానీ తుడరుమ్ పై రూ.30 కోట్లలోపే బడ్జెట్ కేటాయించగా రూ. 100 క్లబ్‌లోకి చేరింది. ఈ లెక్కన చూస్తే తుడరుమ్ మెరుగైన లాభాల్ని చూసింది. ఇక తెలుగులో కూడా బ్రేక్ ఇవెన్ అయింది.

# నాని హిట్ మూవీకి టిక్కెట్ల రేట్లు పెంపు

నేచురల్ స్టార్ నాని నటించిన హిట్-3 మే1 న గురువారం రిలీజ్ కాబోతోంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో వస్తున్న మూడో సినిమా. ఇప్పటికే వచ్చిన రెండు పార్టులు మంచి హిట్ అయ్యాయి. అందుకే మూడో పార్టు మీద అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఎన్నడూ లేనంతగా ఇందులో వైలెంటిక్ పాత్రలో నటిస్తున్నాడు నాని. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచేశాయి. దీంతో మూవీ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ టికెట్ల రేట్లు పెంచిన తర్వాతనే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మూవీ టీమ్ కు గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ల రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ.50, మల్టీప్లెక్స్ లలో రూ.75 వరకు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. జీఎస్టీతో కలిపి ఈ ధరలను పెంచింది. మూవీ విడుదలైన తేదీ నుంచి వారం వరకు ఈ ధరలు ఉంటాయి. ఆ తర్వాత మామూలు ధరలకే టికెట్లు- అందుబాటు-లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి జీవో నిన్ననే వస్తుందని అంతా అనుకున్నారు. కానీ అనుకోని కారణాలతో ఆలస్యం అయింది. ఇప్పుడు జీవో రావడంతో మూవీ అడ్వాన్స్ బుక్ మై షోలో ఓపెన్ అయ్యాయి. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో దీన్ని తెరకెక్కించారు. ఇటు తెలంగాణలో మాత్రం టికెట్ల రేట్లు పెంచట్లేదు.




# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా

కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తించిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.

## అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు

- ముందు జాగ్రత్తలు అవసమన్న అధికారులు



**హైదరాబాద్,ఏప్రిల్30( వెలుతురు):**
వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. దీనికి ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఒక కారణమైతే.. అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నా సమాచారం ఇవ్వడంలో ఆలస్యం కారణంగా మవడం భారీ నష్టం సంభవిస్తోంది. గోదాములు, నివాస గృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, చిన్న పరిశ్రమల్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాల్స్, గోదాములు, తాత్కాలిక పందిర్లలో ఎక్కువ ప్రమాదాలు విద్యుదాఘాతంతో జరిగే అవకాశం ఉంది. పాఠశాలలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా తప్పించుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుని, అందరికీ కనిపించే ప్రదేశంలో ఉంచాలన్నారు. అధిక విద్యుత్తు వాడుతున్న పరిశ్రమలు వందల్లోనే ఉన్నాయి. వేసవిలో పరిశ్రమల్లో అజాగ్రత్త వహిస్తే భారీగా నష్టం జరిగే అవకాశం లేకపోలేదు. ఇలాంటి సమయంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్త పడితే ప్రమాదాన్ని అరికట్టే అవకాశం ఉంటుందని అగ్నిమాపక అధికారులు అన్నారు. ఈ వేసవిలో ఆయా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన వస్తువులు, రసాయనాలు, త్వరగా మండే స్వభావం ఉన్న పరిశ్రమలు తప్పని సరిగా జనావాసాలకు దూరంగా పారిశ్రామిక ప్రాంతాల్లో మాత్రమే స్థాపించాలి. పరిశ్రమల్లో యంత్రాలకు, సరకు, ముడి సరకు నిల్వలను వేర్వేరు గదుల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు అగ్ని కీలలు పరిశ్రమ మొత్తం వ్యాపించక ముందే పొగను గుర్తించి హెచ్చరించే పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. నిప్పును గుర్తించగానే ఇతర కార్మికులను హెచ్చరించేందుకు అలారం అందుబాటులో ఉంది. పరిశ్రమలో కప్పుల నుంచి నీటి జల్లులు కురిపించే పరికరాలు లభిస్తున్నాయి. వీటితో పాటు అత్యాధునిక సాంకేతిక సాధనాలతో ప్రమాదాలను అరికట్టవచ్చిన అన్నారు. ఆయా పరిశ్రమలు లేదా సంస్థలు ఎండా కాలంలో ప్రమాదాల నివారణకు తగినంత నీరు, అగ్నిమాపక సాధనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

## ఎండాకాలంలో జాగ్రత్తలు అవసరం

- ప్రజలకు వైద్యుల సూచన



**ఆదిలాబాద్,ఏప్రిల్30( వెలుతురు):**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అయితే అకాల వర్షాలతో కొంత తగ్గినా మేలో ఎండలు మండిపోనున్నాయి. రానున్న రోజుల్లో పగటి ఉష్ణోగ్రతల స్థాయి పెరుగుతుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఇటీవలి ఎండలకే సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భానుడి ప్రభావంతో బయటకు రావడానికే జంకుతున్నారు. ఎండ వేడిమి తట్టుకోలేక ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. వేసవి కాలంలో వడదెబ్బకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిని, ఓఆర్ఎస్ ద్రావకాన్ని, మజ్జిగను అధిక మోతాదులో తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేడి ఎక్కువగా ఉంటోంది. ఎండలతో పాటు వడగాల్పుల ప్రభావం అధికంగా ఉండటంతో ఉదయం 11 గంటల తర్వాత ప్రధాన రహదారిపై ప్రజలు తిరగలేని పరిస్థితి ఉంది. భానుడి ప్రతాపానికి రహదారులపై జన సంచారం లేక నిర్మానుష్యంగా మారింది. చిన్న చిన్న పనిచేసే కార్మికులు వేడికి తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు శీతల పానీయాలను సేవిస్తున్నారు. ఇళ్లల్లో శీతల యంత్రాలు, కూలర్ల వినియోగం విపరీతంగా పెరిగింది.

## కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు

- సమస్యలు రాకుండా చూడాలి

**కామారెడ్డి,ఏప్రిల్30( వెలుతురు):**
ఎన్నో కష్టాలు పడి పంట పండించిన రైతుకు గిట్టుబాటు, మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. మార్కెట్‌కు సరుకు తెచ్చే రైతుకు ఏలాంటి కష్టం కలుగకుండా చూడాలని, కొనుగోళ్లలో జాప్యం లేకుండా, హమాలీల సమస్య రాకుండా చూడాలని అన్నారు. రైతు నుంచి సరుకులు కొనుగోలు చేసిన 24గంటల్లో బస్తాలను తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంటలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. మార్కెట్ యార్డుకు వచ్చే ఏ ఒక్క రైతుకూ నష్టం వాటిల్లకుండా మద్దతు ధర లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. తద్వారా రైతులకు ప్రభుత్వ మద్దతు, గిట్టుబాటు అందుతుందన్నారు.తేమ సాకుతో కొనుగోలు నిరాకరించవద్దని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా కమీషన్ ఏజెంట్లు, ట్రేడర్లు రైతులకు తప్పనిసరి తక్‌పట్టీలు ఇచ్చే విధంగా చూడాలని, ప్రతీ కొనుగోలు నిబంధనల ప్రకారం జరగకుంటే కమీషన్ ఏజెంట్లకు నోటీసులు ఇవ్వాలని అన్నారు.



# కాళేశ్వరంపై విమర్శలు మానండి

- నిరుపయోగ ప్రాజెక్టుగా చిత్రీకరణ తగదు
- ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి

**నిజామాబాద్,ఏప్రిల్30( వెలుతురు):**
తెలంగాణ అంటేనే ఒక గొప్ప చరిత్ర.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయ్యాక రాష్ట్రానికి మరో చరిత్ర సృష్టించిందని, కానీ కాంగ్రెస్ పాలకులు దీనిని విఫల ప్రాజెక్టుగా చూపాలని చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం ద్వారా మన సత్తా ఏమిటో కెసిఆర్ రుజువు చేశారని అన్నారు. రాష్ట్రంలో ఒక అద్భుతం కాళేశ్వరంతో సాక్షాత్కరించిందని, ఎండా కాలంలోనూ చెరువుల్లో నీటిని నింపిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. రాష్ట్ర ప్రజలను ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న కేసీఆర్ ఆకాంక్షకు ప్రతిరూపంగా ప్రాజెక్టు నిర్మాణం సాగిందని అన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుతోనే 70 ఏళ్లు దరిద్రం వదలిందని అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉత్తర తెలంగాణలో 37 లక్షల ఎకరాలకు సాగునీరు నిరంతరం అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కడుతుంటే కాంగ్రెస్ వాళ్లు అప్పులు చేసి కట్టడం కూడా గొప్పేనా అంటూ హేళన చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు నీటిని చూసి కళ్లు కుడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరాలు కేసీఆర్‌ను అపర భగీరథుడిగా చెప్పుకుంటాయని అన్నారు. అన్నారం,



మేడిగడ్డ, కన్నెపల్లి, సుందిళ్ల ఈ మారుమూల గ్రామాలు నిన్నటి వరకు బాహ్య ప్రపంచానికి తెలియదని, ఈరోజు ఆ పల్లెల గురించి ప్రపంచం చెప్పుకుంటుందంటే ఆ గొప్పతనమంతా కేసీఆర్‌దే అన్నారు. 70 ఏళ్లుగా ఈ ప్రాంతాల మీదుగా గోదావరి జలాలు వృథాగా వెళ్లి సముద్ర గర్భంలో కలుస్తుంటే చూసుకుంటూ కూర్చున్న కాంగ్రెసోళ్లు ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కడితే.. విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఇప్పుడు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి ప్రాంతాలు ఎలా ఉన్నాయో అంతకంటే ఎక్కువ రెట్టింపు కాళేశ్వరంతో రూపురేఖలు మారుతాయన్నారు. రాష్ట్రంలోని అన్ని కుల వృత్తులకూ ఆర్థిక వనరులను సమకూర్చాలన్నదే కేసీఆర్ లక్ష్యమ న్నారు. అందులో భాగంగానే రూ. 5 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారన్నారు. ఎండాకాలంలో గొర్రెలు వాతావరణాన్ని తట్టుకునేలా ఈ దాణా పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విమర్శకు పదను పెట్టిందని అన్నారు. కాళేశ్వరంపై విమర్శలు మాని ఆ నీటిని ఉపయోగించాలని అన్నారు. ఏవైనా రిపేర్లు ఉంటే చేయాలని అన్నారు. అంతేగాని దానిని నిరుపయోగం చేసి నీటి సమస్యకు కారణం కారాదని అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వేధింపులు

- వారి సమస్యలు తీర్చాలి

**గుంటూరు,ఏప్రిల్30( వెలుతురు):**
గ్రామ పంచాయతీల్లో అనేక ఏళ్ల నుండి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో రోడ్లు



శుభ్రం చేయటం, మలినాలు తొలగించటం, మంచినీటి సరఫరా, వీధి దీపాల రిపేర్లు తదితర విభాల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న వర్కర్లను ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని యూనియన్ నాయకులు అన్నారు. ఏనాటికైనా తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ అవుతాయని ఆశగా ఉన్న వారికి ప్రతి ఏటా నిరాశే ఎదురవుతుందన్నారు. మేడే రోజు ఘనంగా ఉపన్యాసాలు ఇస్తున్న నాయకులు కార్మికులను మాత్రంపట్టించుకోవడం లేదన్నారు. పాలకపార్టీలు ఎన్నికల్లో రెగ్యులరైజ్ చేస్తామని వాగ్దానం చేసి ఎన్నికల తర్వాత హామీలు గాలికొది లేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని, కరెంటు బిల్లులు పెరుగుతున్నాయని, కానీ వర్కర్ల వేతనాలు మాత్రం పెరగట్లేదన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ పంచాయతీ కార్మికులకు అభద్రత లేకుండా చర్యలు తీసుకోవాలనిజిల్లాల కలెక్టర్లు, డిపిఓలకు ఆదేశాలు ఇచ్చినా ఇప్పటి వరకూ ఆవి ఆచరణ రూపం దాల్చలేదన్నారు. జిల్లాలో బకాయి వేతనాలు ఒకేసారి ఇవ్వట్లేదన్నారు. కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనియోడల పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

## ఇస్కాన్ నేత చిన్మయ్ కృష్ణదాస్‌కు బెయిల్



**ఢాకా,ఏప్రిల్30( వెలుతురు) :**
బంగ్లాదేశ్‌లో దేశద్రోహం కేసులో అరెస్ట్ అయిన హిందూ నేత చిన్మోయ్ కృష్ణ దాస్‌కి బంగ్లాదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇస్కాన్ మాజీ నాయాకుడు, బంగ్లాదేశ్ సమ్మిలిత్ సతానత జాగ్రన్ జోట్ ప్రతినిధి అయిన దాస్‌ని నవంబర్ 25న ఢాకా ఎయిర్ పోర్టులో అక్కడి అధికారులు అరెస్ట్ చేశారు. బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే కారణంగా అతడిపై దేశద్రోహ కేసు నమోదు చేశారు. తాజాగా, ఆయనకు జస్టిస్ ఎండీ అటోర్ రెహమాన్, జస్టిస్ ఎండీ అలీ రెజాలతో కూడిన ధర్మాసనం బెయిల్‌ని మంజూరు చేసింది. గతేడాది ఆగస్టులో విద్యార్థుల హింసాత్మక ఉద్యమం తర్వాత షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి భారత్ పారిపోయి వచ్చారు. ఆ తర్వాత, బంగ్లాదేశ్‌లో మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. అయితే, షేక్ హసీనా గద్దె దిగిన తర్వాత, బంగ్లా వ్యాప్తంగా మైనారిటీ-లు, ముఖ్యంగా హిందువులు టార్గెట్‌గా దారుణమైన హింస చెలరేగింది. హిందువుల ఇళు ్ల, ఆస్తులు, వ్యాపారాలు, గుడులను మతోన్మాదులు టార్గెట్ చేసి దాడులకు పాల్పడ్డారు. ఆ సమయంలో ఈ హింసకు వ్యతిరేకంగా చిన్మోయ్ కృష్ణ దాస్ మైనారిటీల హక్కుల కోసం నినదించారు. ఈ నేపథ్యంలో అతడిని సైలెంట్ చేసేందుకు యూనస్ సర్కార్ దేశద్రోహ కేసు పెట్టింది. పలు సందర్భాల్లో అతడి బెయిల్‌ని కింది కోర్టులు తోసిపుచ్చుతూ వచ్చాయి. అతడి తరుపున వాదించడానికి కూడా లాయర్ రాని పరిస్థితి నెలకొంది. ముస్లిం బార్ అసోసియేషన్ అతడి తరుపున వాదించవద్దని హెచ్చరికలు కూడా జారీ చేసింది. నవంబర్ 27న చట్టోగ్రామ్(చిట్టగాంగ్) కోర్టు వెలుపల దాస్ అనుచరులు, అధికారులకు మధ్య హింసాత్మక ఘర్షణ జరిగింది. ఇందులో ఒక న్యాయవాది మరణించారు. అతడి అరెస్ట్‌పై భారత్ కూగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ ఘటన రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతినడానికి కారణమైంది.

## మోహన్ బాబుకు సుప్రీం షాక్

- ఉల్లంఘన కేసులో స్టేకు నిరాకరణ

**న్యూఢిల్లీ,ఏప్రిల్30( వెలుతురు):**
సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు



వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరపు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జ్‌షీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరపు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు..

## సింహాచలం ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి

- గోడకూలిన ప్రాంతంలో మంత్రుల పర్యవేక్షణ
- సహాయక చర్యలు చేపట్టిన మంత్రులు అనిత, అనగాని



**విశాఖపట్నం,ఏప్రిల్30( వెలుతురు):**
సింహాచలంలో గోడకూలిన ఘటనపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారీ వర్షాలు, ఈదురుగాలులకు గోడ కూలి ఏడుగురు భక్తులు చనిపోవడం, పలువురు గాయపడడం తీవ్రంగా బాధించిందన్నారు. గోడ కూలిన ప్రాంతంలో సహాయక చర్యలను మంత్రులు, అధికారులతో కలిసి పర్యవేక్షిస్తున్నామని, చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని మంత్రి చెప్పారు. భక్తులు భయపడాల్సిన అవసరం లేదని, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పెద్ద ఎత్తున సహాయక చర్యలు నిర్వహిస్తున్నాయన్నారు. సింహాచలంలో గోడకూలిన ఘటన స్థలంలో పరిస్థితిని సమీక్షిస్తున్నామని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలిందన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ శాఖ సిబ్బంది నేతృత్వంలో క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని హోం మంత్రి తెలిపారు.

## సింహాచలం ఘటనలో ఓ కుటుంబంలో తీరని వేదన

- దంపతులతో పాటు తల్లీ, అత్త మృతి

**విశాఖపట్టణం,ఏప్రిల్30( వెలుతురు):**
సింహాచలం ఘటనలో మృతిచెందిన వారిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న దంపతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిని విశాఖపట్నంలోని మధురవాడ చంద్రంపాలెం గ్రామానికి చెందిన దంపతులు పిళ్లా ఉమామహేశ్వరరావు (30), శైలజ (26)గా నిర్ధరించారు. వీరు హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ సంస్థల్లో విధులు నిర్వర్తిస్తూ.. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నారు. మూడేళ్ల క్రితం వీరికి వివాహం జరిగింది. బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు దర్శన నిమిత్తం రూ.300 క్యూలైన్‌లో వేచిఉండగా గోడకూలిన ఘటనలో ఉమామహేశ్వరరావు, శైలజ మృతిచెందారు. ఉమామహేశ్ హెచ్‌సీఎల్‌లో, శైలజ ఇన్ఫోసిస్‌లో పనిచేస్తున్నారు. వీరితో పాటు శైలజ తల్లి వెంకటరత్నం, మేనత్త మహాలక్ష్మి కూడా మృతి చెందారు. ఒకే కుటుంబంలో నలుగురు మృత్యువాత పడడం కలచివేసింది. అందరితో కలివిడిగా ఉండే వీరు చనిపోవడంతో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com